


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 305 | శనివారం 01 -11 -2025 | పేజీలు : 12 | వెల-3


## తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

### కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుకు పవన్ ఆదేశం

2లో



మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## చరిత్ర సృష్టిద్దాం రండి

2లో

పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు

జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు

2లో



## ఫలించిన చర్చలు..

### ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇటీవల నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగించేందుకు అంగీకరించిన యాజమాన్యాలు

ప్రభుత్వంతో జరిగిన చర్చలు విజయవంతం

బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సర్కార్

2లో




### నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా

## అమరావతి

సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే

2లో

నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి

రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం

సిఆర్‌డిఎపై సమీక్షలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం






## వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరాకు 50వేల పరిహారం ఇవ్వాలి

కల్వల మత్తడిని పరిశీలించిన కవిత

2లో

## ఏపీలో దారుణం..

### ఐసీయూలో బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం


నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలో 8 ఏళ్ల బాలికపై 50 ఏళ్ల వయసున్న వృద్ధుడు అత్యాచారయత్నం చేశాడు. బాలిక ఒంటరిగా ఉండటంతో కామాంధుడు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు.

2లో



బాలికలు, మహిళలు, వృద్ధులపై ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఒంటరిగా ఉన్న అమ్మాయిలను చిదిమేసేందుకు కీచకులు ఎంతటి దుశ్చర్యకైనా పాల్పడుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారులపై కూడా కామవాంఛ తీర్చుకుంటున్నారు. చిన్న పిల్లలనుంచి వృద్ధ మహిళల వరకు ఎవ్వరినీ విడిచిపెట్టడం లేదు. ఒంటరిగా ఉన్న ఆడవాళ్లపై కన్నేసి, కామాంధులుఅత్యాచారానికి పాల్పడుతున్నారు.

## ఉప రాష్ట్రపతి సీపీఆర్‌తో గవర్నర్ భేటీ



ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం ఉప రాష్ట్రపతి నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఉపరాష్ట్రపతిని శాలువాతో సత్కరించి, శ్రీవెంకటేశ్వరుని ప్రతిమని గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిపై ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు.

## మళ్లీ బెంగళూరుకు జగన్..

### తలలు పట్టుకుంటున్న వైసీపీ నేతలు

వారాంతపు విడిది కోసం వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి బెంగళూరు ఎస్టేట్‌కు శుక్రవారం వెళ్లిపోయారు. మొంథా తుఫాన్ తీరందాటిన తర్వాత, తీరగ్గా బుధవారం బెంగళూరు నుంచి తాడేపల్లికి జగన్ వచ్చారు. ఆ రోజంతా ప్యాలెసకే పరిమితమయ్యారు. మరునాడు, గురువారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, సమన్వయకర్తలు, ముఖ్యనేతలతో ప్రత్యేకంగా తుఫానుపై వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించారు. తుఫాన్ నేపథ్యంలో ఉచిత పంటల బీమా స్కీమ్ అమలు చేయకుండా

2లో



## యాంకర్ శ్యామలపై పోలీసు కేసు...

కర్నూలు బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ 27 మందిపై కేసు

వైసీపీ అధికారిక ఎక్స్ పేజ్ నిర్వాహకులు కూడా నిందితుల జాబితాలో!

2లో

బెల్టు షాపులు, కల్తీ మద్యం వల్లే ప్రమాదం జరిగిందంటూ ప్రచారం

మద్యం మత్తులో బైక్ నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసుల నిర్ధారణ

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కర్నూలు పోలీసులు

అక్టోబర్ 24న జరిగిన ఈ ప్రమాదంలో 19 మంది మృతి



కర్నూలు జిల్లాలో 19 మంది ప్రాణాలను బలిగొన్న వేమూరి కావేరి బస్సు దగ్ధం ఘటన రాజకీయ రంగు పులుముకుంది. ఈ ప్రమాదంపై సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు. వైసీపీ అధికారిక ఎక్స్ ఖాతా నిర్వాహకులతో పాటు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల, సీవీ రెడ్డి, కందుకూరి గోపికృష్ణవంటి వారి

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ రోడ్డు షో...

### కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం



హిట్లర్ నశించడం చూశామని, కాంగ్రెస్ ఎప్పటి వరకు ఉంటుందో చూస్తామని వ్యాఖ్య

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దెబ్బపడితే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదన్న కేటీఆర్

2లో



## రక్షణ, అంతరిక్ష,రంగాల్లో మహిళల దూకుడు



2లో

అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని మోడీ

# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి

రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయించలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారు గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

## యాంకర్ శ్యామలపై పోలీసు కేసు...

పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని బెల్టు షాపులు, కల్తీ మద్యం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందంటూ వైసీపీ ప్రచారం చేయడమే ఇందుకు కారణమైంది. ఈ ప్రచారంపై కర్నూలు మండలం బి. తాండ్రపాడుకు చెందిన పేరపోగు వెనుములయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ఆధారంగా కర్నూలు తాలుకా అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**అసలేం జరిగింది?** అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ దురటనలో 19 మంది సజీవ దహనం కాగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి అసలు కారణాన్ని వెల్లడించారు. మద్యం మత్తులో శివశంకర్ అనే వ్యక్తి నడిపిన బైక్ డివైడర్‌ను ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మరణించాడని దర్యాప్తులో తేలింది. అదే బైక్‌పై ఉన్న అతని స్నేహితుడు ఎర్రి స్వామి పోలీసులకు కీలక సమాచారం ఇచ్చాడు. తామిద్దరూ మద్యం సేవించామని, ప్రమాదం తర్వాత రోడ్డుపై పడి ఉన్న శివశంకర్ మ ృతదేహాన్ని పక్కకు తీసే ప్రయత్నంలో ఉండగా, రహదారిపై ఉన్న బైక్‌ను కావేరి బస్సు వేగంగా ఢీకొని ఈడ్చుకెళ్లిందని, దానివల్లే మంటలు చెలరేగాయని వివరించాడు. ఈ వాంగ్మూలానికి మద్దతుగా, శివశంకర్ పెట్రోల్ బంక్‌లో ఆయిల్ కొట్టించిన సీసీ ఫుటేజ్‌ను కూడా పోలీసులు విడుదల చేశారు. పోలీసుల దర్యాప్తు వాస్తవాలు ఇలా ఉండగా, దీనిని ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ కల్తీ మద్యానికి ముడిపెట్టి ప్రచారం చేశారన్న ఫిర్యాదు మేరకు పోలీసులు తాజాగా యాంకర్ శ్యామల, తదితర వైసీపీ నేతలపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళ అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరపున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ బెంగళూరుకు జగన్..

రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ముంచేశారంటూ ఆ సమావేశంలో ఆయన ఆవేశపడ్డారు. మెడికల్ కాలేజీలపై తలపెట్టిన ర్యాలీని వాయిదా వేస్తున్నట్టు అదే సమావేశంలో జగన్ తెలిపారు. ఈ సమావేశం ముగిసి 24 గంటలు గడవకుండానే...శుక్రవారం వారాలబ్బాయిలా బెంగళూరు ఎస్టేట్‌కు జగన్ వెళ్లిపోయారు. ఆ మాటకొస్తే నేతలతో భేటీని కూడా మనసూర్తిగా ఆయన నిర్వహించలేదు. పార్టీ తరపున తుఫా ను బాధితులకు ఆర్థిక సహాయం చేసే కార్యాచరణనుగానీ, బాధితుల సహాయార్థం ఆ పార్టీ తరపున విరాళంగానీ ఆయన ప్రకటించలేదు. సింపిల్‌గా....పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం, బీమా మొత్తం అందేలా సహకరించాలంటూ నేతలకు సూచించారు. తాను మాత్రం రాష్ట్రం దాటేశారు. దీంతో అధినేత తీరు ఏమిటో అర్థం కాక ఆ పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ రోడ్డు షో...
## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఈరోజు రోడ్డు షో నిర్వహించారు. మరో పది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఓటింగ్ జరగనున్నందున, ఆయా పార్టీల ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో కేటీఆర్ షేక్‌పేట డివిజన్‌లో ప్రచారం చేశారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్డు షో కొనసాగింది. ఈ సందరరేగా కేటీఆర్ మాట్లాడుతూ, హిట్లర్ నశించడాన్ని చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నాళ్లు ఉంటుందో చూస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఒకవేళ ఓటమి ఎదురైతే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడమా అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఇందిరమ్మ పేదరికాన్ని నిర్మూలించాలని నినదిస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. మాగంటి సునీత మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఒక కుటుంబమని గోపీనాథ్ చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఎవరికీ భయపడవద్దని, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం దక్కింది. 2025 సంవత్సరానికి గానూ కేందప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'కేంద్రీయ గృహమంత్రి దక్షిత' పతాకానికి ఆంధప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషన్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఫణిభూషన్‌ని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందించారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. ఫణిభూషన్ ఎంపిక ఏపీకి గర్వకారణమని ఉద్ఘాటించారు. ఆయన అందించిన సేవలకు గానూ కేందప్రభుత్వం 'గృహమంత్రి దక్షత' పతాకాన్ని ప్రకటించిందని తెలిపారు.

## రక్షణ, అంతరిక్ష,రంగాల్లో మహిళల దూకుడు

దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళు ్ల యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

## "మొంథా తుపాను" ప్రభావాన్ని జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నద్ధ, సమన్వయంగా పనిచేయడం ద్వారా జిల్లాలో తీవ్ర నష్టాన్ని నివారించ గలిగాము

**మరో రెండు రోజుల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలను యధాస్థితికి తీసుకువచ్చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నారు.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 31 నంది పత్రిక** వీరవాసరం మండలం కొణితవాడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం 25 కేజీలు, కంది పప్పు 1 కేజీ, పంచదార 1 కేజీ, వంటనూనె 1 లీటరు, బంగాళాదుంపలు 1 కేజీ ఉల్లిపాయలు 1 కేజీ మొత్తం ఆరు రకాలు తో కూడిన కిట్లను 55 మంది బాధితులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ "మొంథా" తుపాన్ వల్ల ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు మన ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి నిరంతరం సమీక్షల నిర్వహించి అన్ని జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. దీని ద ృష్ట్యా జిల్లా అధికారులు ముందస్తు సన్నద్ధత ద్వారా సమర్ధవంతంగా సమన్వయంతో పనిచేయడం వల్ల జిల్లాలో ఎక్కడ ప్రాణం నష్టం జరగలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధితులు యోగక్షేమాలు తెలుసుకొని, పునరావాస కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారన్నారు. జిల్లాలో 600 చెట్లు, 200 ఎలక్ట్రిక్ స్తంభాలు నేలకొరిగాయని, రాత్రికి రాత్రే వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 25 వేల ఎకరాలలో పంట నీటి మునిగిందని, ఎన్యుమరేషన్ పూర్తయినాక పంట నష్టాల నివేదికను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. పిఏసి చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాలలోని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన బాధితులకు బియ్యం, నిత్యవసర వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందరరేగా నేడు కొనితివాడ గ్రామంలో 55 మంది తుఫాను బాధిత కుటుంబాలకు బియ్యం, ఐదు రకాల నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి గరిష్టంగా రూ.3 వేలు ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల తుఫాన్ నష్టాన్ని తగ్గించుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ ఏ.వి రామాంజనేయులు, ఎండిఓ హైమావతి, మాజీ రాజ్యసభ సభ్యులు తోట సీత మహాలక్ష్మి, క ృష? బలిజ కార్పొరేషన్ చైర్మన్ ఘ%శీ%టా త్రిమూర్తులు, ఎంపీపీ వి.దుర్గాభవాని, జడ్పిటిసి గుండా జయ ప్రకాష్, గ్రామ సర్పంచ్ బిసెట్టి లక్ష్మి, పాల్గొన్నారు.



## తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కళ్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పక్కాగుండేలా రూపొందించాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## చరిత్ర సృష్టిద్దాం రండి

చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోదీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్య్రం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## ఫలించిన చర్చలు..
## ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంత ృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

## ఏపీలో దారుణం..

మరికొందరైతే అత్యాచారం చేసి దారుణంగా హత్యలు చేస్తున్నారు. కొంతమంది క్రూరమైన వికృత మృగాళ్లు ఉన్న సమాజంలో ఆడవాళ్లు ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇలాంటి ఘటనే మరొకటి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం తీవ్ర కలకలం రేపుతోంది. నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలో 8 ఏళ్ల బాలికపై 50 ఏళ్ల వయసున్న వ ృద్ధుడు అత్యాచారయత్నం చేశాడు. ఆసుపత్రిలో తన తండ్రి వద్ద అటెండర్‌గా బాలిక ఉంటోంది. ఈ క్రమంలోనే ఎవరూ లేని సమయంలో కామాంధుడు దుశ్చర్యకు పాల్పడ్డాడు. దీనిని గమనించిన ఆసుపత్రి సిబ్బంది, అక్కడున్న రోగుల అటెండర్లు సదరు కామాంధుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటపై పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో డీఎస్పీ గీతాకుమారి విచారణ చేపట్టారు.

## నిరాడంబరంగా నటుడు
## అల్లు శిరీష్ నిశ్చితార్థం

నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలతోపాటు కొద్దిమంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో శిరీష్-నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. చిరంజీవి, నాగబాబు, రామ్‌చరణ్, వరుణ్ తేజ్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి సందడి చేశారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫోటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

# బేతంచెర్లలో ఎఐటీయుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





## దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఎఐటీయూసీ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి కార్మిక వర్గానికి ఎఐటీయుసీ పిలుపు

**బేతంచెర్ల అక్టోబర్ 31 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఎఐటీయూసీ మండల కార్యదర్శి టి. తిరుమలేష్ ఆధ్వర్యంలో ఎఐటీయుసీ 106వ ఆవిరావే దినోత్సవ వేడుకలను నిర్వహించి ఎఐటీయుసీ అరుణ పతాకాన్ని మండల కార్యదర్శి తిరుమలేష్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి పూర్వం 1920 అక్టోబర్ 31న బొంబాయిలో శ్రామిక వర్గం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, ఇంద్రజిత్ గుప్తా వంటి యోధాను యోధుల ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని,వేలాది మంది కార్మికులు రక్తతర్పణ గావించి, ప్రాణ త్యాగాలు చేసి, ఈ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక వర్గం ప్రముఖ పాత్ర వహించిందని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఎఐటీయూసీ మాత్రమే అన్నారు.నాటినుండి నేటి వరకు కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై,సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతుందన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను 4 లేబర్ కోడ్లు గా కుదించడం వల్ల, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు సమ్మె చేసే అవకాశం లేకుండా, వేతనాల పెంపు లేకుండా, కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్స్ మహిళా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని 38 రకాల హమాలి వ ృత్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాల వయసు ఉన్నవారికి సామాజిక పెన్షన్ కింద నెలకు 6వేలు రూపాయలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల,ఆటో కార్మికులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందని కుటుంబ పోషణ కోసం ఆటో కార్మికులకు నెలకు జీవనభ ృతి ఐదు వేల రూపాయలు ఇవ్వాలన్నారు, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాయటం కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేయటమే అన్నారు. కార్మికులు వారి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం,కార్మిక వర్గం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్,ఎఐటీయుసీ మండల నాయకులుబాలు,ప్రదీప్,గోపి,ఏసన్న,ధనుంజయ,మారుతి,రావ ుదాస్,ఇదుర్ భాష,వేణు,వలి భాష,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి...

## పడిపోయిన పంట పాలాలను పరిశీలించిన మాల మహానాడు జె ఏ సీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి .

**నంద్యాల, బ్యూరో, అక్టోబర్ 31(నంది పత్రిక):-** అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రాంతాల్లో మాల మహానాడు రాష్ట్ర జె ఏ సీ కార్యదర్శి దస్తగిరి బ ృందం పర్యటించి నష్టపోయిన పంటల వివరాలు నాయకులు రైతులను అడిగి తెలుసుకున్నారు.శుక్రవారం వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఈ బ ృందం విస్త ృత పర్యటన చేపట్టారు.నంద్యాల, పాణ్యం, గోస్పాడు మండలాల్లో కానాల, తొగర్చేడు, పుసలూరు, మిట్నాల, తేల్లపురి, పసురపాడు, గోస్పాడు తదితర గ్రామాల్లో పర్యటించిన నాయకులతో రైతులు తమ బాధలను చెప్పుకున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంట పండిస్తే తీరా పంట చేతికి వచ్చే దశలో అకాల తుఫాన్ లు వచ్చి అపార నష్టాన్ని మిగిలించిందని, పెట్టుబడి కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదనను నాయకుల ముందు వెళ్లగక్కారు. పాలకులు తమను ఆదుకుంటారని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నామని నాయకులతో అన్నారు. ఒక ఎకరాకు 35 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడి పెట్టామని, 18 బస్తాల వరి ధాన్యం కౌలుకు తీసుకున్నామని, తీరా పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షం వల్ల పంట అంతా నేలపాలై మోకాళ్ళ లోతు పొలాల్లోనీళ్లు పారుతున్నాయని రైతులు తమ ఆవేదనను వెళ్లగక్కారు. పొలాల్లో మొక్కజొన్న పంట నేల పాలు కావడమే కాకుండా పోసిన తర్వాత కల్లాలలో కూడా తడిసిపోయి, రంగు మారి, మొలకెత్తి మొక్కజొన్న పంట నష్టపోయామని, మిరప పంటలో నీళ్లు అధికమై చనిపోతున్నాయని, ఈ మధ్యనే విత్తనంవేసిన పప్పు శనగ, జొన్న పంటలు మొలక దశలోనే నీళ్లు నిలబడి చనిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయామని నాయకుల ముందు వాపోయారు.



**అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి...** ఈ సందరరేగా మాల మహానాడు రాష్ట్ర జె ఏ సీ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఖరీఫ్ సీజన్లో వేసిన మొక్కజొన్న ,వరి, మిరప, పత్తి పంటలు పూర్తిగా చేతికి వచ్చే దశలో నష్టపోవడం వల్ల రైతులందరికీ తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అన్ని గ్రామాల్లో పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు నలభై వేల రూపాయలు నష్టపరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా వర్తింపు చేయాలని,కౌలు రైతులందరికీ కూడా నష్టపరిహారం, బీమా వర్తింపజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వర్షానికి తడిసి, మొలకెత్తి నష్టపోయిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతంత మాత్రం ఉన్న పంటల ఉత్పత్తులను తక్షణమే కొనుగోలు చేయడానికి అన్ని మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు చేసి, రైతుల వద్ద ఉన్న మొత్తం పంటలను అన్నింటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని వారు కోరారు. అలాగే తెల్లపురి వద్ద గత మూడు రోజుల నుండి కుందూ నది బ్రిడ్జి పైన నీళ్లు పారుతుండడంతో రాకపోకలు ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, కుందూ నది కి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో పంట పొలాలన్నీ తీవ్రంగా నష్టపోయారని, రాబోయే రోజుల్లో నైనా కుందూ పరివాహ ప్రాంతా రైతులకు శాశ్వత పరిష్కారం చేసేందుకు క ృషి చేయాలని, తెల్లపురి వద్ద కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నంద్యాల జిల్లా అధ్యక్షుడు బండి దేవాంతకుడు, రాయలసీమ అధ్యక్షులు మద్దిలేటి, మాలమానాడు నంద్యాల మండల యువజన అధ్యక్షులు దేవదాస్ తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):**భారత జాతీయ హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని నంద్యాలలో ఎస్ పి జి స్కూలు మైదానంలో నవంబర్ 7వ తేదీ నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందరరేగా శుక్రవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో నంద్యాల హాకీ సంఘం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? నవంబర్ 7వ తేదీ నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.భారత హాకీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదు కోసం దేశవ్యాప్తంగా నవంబర్ 7వ తేదీ వెయ్యి హాకీ మ్యాచ్ లు నిర్వహిస్తున్నారని, నంద్యాలలో కూడా ఆరోజు హాకీ మ్యాచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.అదే రోజు నంద్యాల నుండి హాకీలో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొన్న పూర్వ క్రీడాకారులను సత్కరించడం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా నంద్యాల లో ఉన్న హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు "భారత హాకీ చరిత్ర – హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ప్రాముఖ్యత " అంశంపై 4 వ తేదీ తెలుగులో వ్యాసరచన పోటీలు, ఆరవ తేదీ అదే అంశంపై ఆంగ్లంలో వక్త ృత్వ పోటీలు స్థానిక రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు ఏడవ తేదీ ఎస్పీజీ మైదానంలో జరిగే ఉత్సవంలో బహుమతి ప్రధానం చేస్తామన్నారు.భారతదేశం హాకీలో 1928 నుండి 1964 వరకు వరుసగా ఏడుసార్లు ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిందని తిరిగి 1980లో మరొకసారి బంగారు పతకం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఒకసారి రజత పతకం నాలుగు సార్లు కాంస్య పతకాలు భారతదేశ ఒలింపిక్స్ లో సాధించిందని వివరించారు. విద్యార్థులలో,యువతలో జాతీయ క్రీడ అయిన హాకీ పై ఆసక్తి పెంచాలనే ఆశయంతో శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.రానున్న కాలంలో భారతదేశం పురుషులు ,మహిళల రెండు విభాగాలలో కూడా ఒలింపిక్స్ లో స్వర? పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అందుకోసం హాకీ ఇండియా విశేషంగా క ృషి చేస్తున్నదని అన్నారు.హాకీ ఆంధ్ర అధ్యక్షులు చాణక్య రాజు పర్యవేక్షణలో, నంద్యాల హాకీ సంఘం అధ్యక్షులు పాల్ రాజారావు, కార్యదర్శి ముత్యంరాజు, సంయుక్త కార్యదర్శి దివాకర్, ఉపాధ్యక్షులు స్టీఫెన్,కోచ్ శ్రావణ్, కార్యవర్గ సభ్యుడు కెనడి లు ఉత్సవాల నిర్వహణ ఏర్పాటు చేస్తున్నారు.పాత్రికేయ సమావేశంలో చాణక్య రాజు, డాక్టర్ రవిక ృష? లతోపాటు, నంద్యాల హాకీ సంయుక్త కార్యదర్శి జెడ్.ఎస్.పి.దివాకర్, ఉపాధ్యక్షులు స్టీఫెన్,కోచ్ శ్రావణ్ పాల్గొన్నారు.

## ప్రజల ఆమోదయోగ్యంతో విస్తరణ పనులు

### నగరపాలక సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ ఉస్మానియా కళాశాల వద్ద రహదారి విస్తరణ కొలతలు పునఃపరిశీలన

**కర్నూలు నంది పత్రిక......** నగరాభివ ృద్ధిలో భాగంగా చేపట్టే రహదారి విస్తరణ పనులను ప్రజలందరి ఆమోదయోగ్యంతోనే కొనసాగిస్తామని నగరపాలక సంస్థ సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణలో భాగంగా, ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ బ ృందం పునఃపరిశీలించినట్లు సిపి తెలిపారు. గత గురువారం మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రహదారి విస్తరణకు సంబంధించి కొంతమంది బాధితులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలో తీసుకొని కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశాల మేరకు, శుక్రవారం ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను మరోసారి పునఃపరిశీలించామని, ప్రజల అభ్యంతరాలు, అభిప్రాయాలు, సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు హుసేనయ్య,వేమనరావు, అక్రం, రవితేజ, సుధీర్ పాల్గొన్నారు.



# భారతావనిలో అష్టాదశ మహాశక్తి పీఠాలు




**మంత్రాలయంఅక్టోబరు31 (నందిదినపత్రికప్రతినిధి)** రాష్ట్రం..స్థలం...దేవతపేరు 1)అస్సాం,హరిక్షేత్రం ,కామరూపాదేవి. 2)ఆంధ్రప్రదేశ్,అలంపురం, జోగులాంబాదేవి. 3)ఆంధ్రప్రదేశ్, దాక్షారామం మాణిక్యాదేవి. 4)ఆంధ్రప్రదేశ్ పిఠాపురం, పురుహుతికాదేవి. 5)ఆంధ్రప్రదేశ్, శ్రీశైలం భ్రమరాంబాదేవి. 6)ఉత్తరప్రదేశ్, ప్రయాగ, మాధవేశ్వరీదేవి. 7)ఉత్తరప్రదేశ్, వారణాశి, విశాలాక్షిదేవి. 8) ఒరిస్సా, ఓడ్యానం, గిరిజాదేవి. 9)కర్నాటక, కంపపట్నం, చాముండీదేవీ. 10) బెంగాల్, ప్రద్యుమ్నం, సింహ్మళాదేవి, 11) జమ్ము,కాశ్మీరు. కాశ్మీరము. సరస్వతీదేవి. 12)తమిళనాడు కాంచీపురం కామాక్షిదేవి. 13)బీహార్, గయ, సర్వ మంగళాదేవీ. 14) మద్యప్రదేశ్ ఉజ్జయిని, మహాకాళీదేవి. 15)మహారాష్ట్ర, కొల్హాపూర్ మహాలక్షిదేవి, 16)మహారాష్ట్ర, మహుర్యాం, ఏకవీరాదేవి. 17)సిలోన్, శ్రీలంక శాంకరీదేవి. 18)హిమాచల్ ప్రదేశ్. జ్వాలాక్షేత్రం వైష?వీదేవి.

# కర్నూలు విమానాశ్రయానికి పునాది ఎప్పుడు పడింది? దాని చరిత్ర ఏమిటి...?



**మంత్రాలయం అక్టోబరు31 (నందిదినపత్రిక ప్రతినిధి)** కర్నూలు జిల్లా ప్రజలు దాదాపు 20 ఏళ్ల నుంచి విమానాశ్రయానికి అప్పటి ప్రజలు ఎదురు చూస్తున్నారు. డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే విమానాశ్రయం నిర్మాణం కోసం భూసేకరణ చేయాలని నిర?యించారు. అయితే ఆయన అకాల మరణం తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విమానాశ్రయ అంశాన్ని పట్టించుకోకండా గాలికొదిలేశారు. చివరకు 2014లో కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలోని ఓర్వకల్లు దగ్గర 1008 ఎకరాల్లో ఎయిర్పోర్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. నిర్మాణం:ఈ విమానాశ్రయ పనులను టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డికి చెందిన కంపెనీకి అప్పగించడంతో భూసేకరణ, ఇతర పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. 2019 సాధారణ ఎన్నికల నాటికి కేవలం 2.2 కిలోమీటర్ల రన్వే మాత్రమే పూర్తయ్యింది. మిగిలిన పనులను అసలు మొదలు పెట్టలేదు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి కర్నూలు విమానాశ్రయ పనులపై ప్రత్యేక ద ృష్టి సారించారు. పెండింగ్లోని అన్ని పనులను పూర్తిచేయించే బాధ్యతను ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్కు అప్పగించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులకు అదనంగా రూ.75 కోట్లను ఆయన విడుదల చేయించారు. ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్, ఐదుఫ్లోర్లలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, అడ్మిన్ బిల్డింగ్, పోలీస్ బ్యారక్, ప్యాసింజర్ లాంజ్, వీఐపీ లాంజ్, సబ్స్టేషన్, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు తదితర పనులు అన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి ఆయన చేయించారు.అనుమతులు: కర్నూలు విమానాశ్రయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ఏవియేషన్ (డీజీసీఏ) అనుమతులను రప్పించడంలో రాష్ట్రప్రభుత్వం కీలకంగా వ్యవహరించింది. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పలుమార్లు ఢిల్లీ వెళ్లి అనుమతులు వచ్చేలా చేశారు. 2019లో ఏటీసీ, 2020 జనవరి 16న డీజీసీఏ అనుమతులు లభించాయి. ఏరోడ్రోమ్ లైసెన్స్నుమంజూరు చేస్తూ న్యూఢిల్లీలోని డీజీసీఏ కార్యాలయం ఉత్తర్వులను అందిచింది. దీంతో విమానాల రాకపోకలకు లైన్క్లియర్ అయ్యింది. ప్రారంభం : మార్చి 25న గౌరవ. ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈవిమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరున నామకరణం చేసి జాతికి అంకితం చేశారు. దాదాపు రూ.153 కోట్లతో ఈవిమానాశ్రయ నిర్మాణం పూర్తయ్యింది. 1,008 ఎకరాల్లో నిర్మాణం జరిగింది. ఇండిగో సంస్థ ఈనెల 28 నుంచి విశాఖ, చెన్నై, బెంగళూరుకు కర్నూలు నుంచి సర్వీసులు నడపనుంది. 2,000 మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పులో ఇక్కడి రన్వేను అభివ ృద్ధి చేశారు. నాలుగు విమానాలకు పార్కింగ్తో పాటు అన్ని రకాల మౌలికవసతులం కల్పించారు.

# పులుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత... ఎఫ్డి పీటీ – బి. విజయ్ కుమార్





**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 31 (నంది పత్రిక):** ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్డి పీటీ)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి. విజయ్ కుమార్ మొట్టమొదటిసారిగా రుద్రవరం రేంజ్లో పర్యటించారు. రుద్రవరం పరిధిలో ఉన్న పరిస్థితులను, అటవీ సంరక్షణ చర్యలను సమీక్షించేందుకు ఆయన పర్యటన చేపట్టారు. ఈ సందరరేగా ఆయన రుద్రవరం, ఇతర వర్క్ సీయర్ అధికారులతో కలిసి రుద్రవరం పరిధిలోని పనులు, అహోబిలం వైపు గల ప్రాంతాలలో అటవీ సంరక్షణ తీరును పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్ చాలా ఏళ్లుగా నల్లమల అడవులలో ఎర్రచందనం కలిగిన ఏరియాలలో ఒకే ఒక్క రేంజ్ అని, మంచి వన్యప్రాణుల ఆవాసాలు ఉన్న ప్రదేశమని ఆయన పేర్కొన్నారు. రుద్రవరం వంటి ప్రదేశాలలో ప్రొటెక్షన్ మెరుగుపరచాలని, దీనికోసం క్షేత్రస్థాయి అధికారుల నుండి డిప్యూటీ డైరెక్టర్ వరకు అందరినీ సమన్వయం చేయాలని తెలిపారు. అడవిపై దాడి చేసి, పోచింగ్ చేసి, జంతువులను చంపడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోచింగ్ను అరికట్టడానికి టెక్నాలజీని, డ్రోన్లను ఉపయోగించనున్నట్లు, కొత్త టెక్నాలజీతో పాటు ఇంటెలిజెన్స్ను పెంచనున్నట్లు తెలిపారు. కొండల్లో సాయుధ దళాలను రంగంలోకి దించుతామని, ఎటువంటి నేరాలు జరిగినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సిబ్బందిలో సహకరించని వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే చిన్న స్థాయిలో గ్రామ స్థాయిలోని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన నాయకులను కూడా అడవి, వన్యప్రాణులకు సంబంధించిన నేరాలపై ద ృష్టి ఉంచాలని కోరారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక అటవీ క్షేత్రాది కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సీఏ ఎం పి ఏ స్కీం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలో1 లక్ష2600 మొక్కలు వేప ఇప్ప , జుట్టేగు, నారేపి, నేరేడు ,ఎర్రచందనం, మొక్కలను పరిశీలించి ప్రైమరీ బ్రెడ్లను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు,ఆయన వెంట సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.



## వరదలో కొట్టుకుపోయిన యువతి మృతదేహం లభ్యం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్తో సహా నీటిలో కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

# కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు





**నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ శిఖర గోపురంపై కలశం ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి పూర? కుంభమేళాలతో స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,ఆలయ పండితులు**

గుంతకల్లు/(పుట్టపర్తి:)చీఫ్ బ్యూరో అక్టోబర్ 31నంది పత్రిక గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్లు మండలం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపుర శిఖరంపై కలశం ప్రతిష్ట కార్యక్రమానికి శు క్రవారం ముఖ్య అతిథిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఇతర ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు,బండారు శ్రావణి, అమిలినేని సురేంద్రబాబు ,పరిటాల సునీత కు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,స్థానిక ప్రజాప్రతినిధులు పూరా? కుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ పూజారులు ప్రత్యేక స్వాగతం పలికారు. కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పూర?కుంభ మేళాలతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయం చుట్టూ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ చేశారు.

నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ పూజారులు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు స్థానిక శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి సత్కరించారు.అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు



# భవాని దుస్తులు పంపిణీ

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31. (నంది పత్రిక ):చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో పోలూరు గ్రామం ఎస్బిఐ కాలనీ. బయటి పేట. మరియు పొన్నాపురం చెందిన కార్తీక్. రవి. శశికాంత్ బాలదుర్గ. ప్రవీణ్. నరసింహ లకు భవాని దుస్తులు పంపిణీ చేశారు .దాతలు కొండ రమేష్. దినేష్ కుమార్ (బంగారు వ్యాపారం) హరి బాబు (సిటీ కేబుల్ సీనియర్ కెమెరామెన్) గాజుల హరిబాబు. జిల్లెల్ల శ్రీదేవి (శ్రీశైలం బోర్డు నెంబర్) డాక్టర్ మల్లికార్జున రెడ్డి (శ్రీ సంజీవ డయాబెటిక్) ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసు మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి ఎవరిని బలవంతం పెట్టకుండా గతంలో ఇచ్చేవాళ్లే ఇప్పుడు కూడా దుస్తులు ఇస్తున్నారు అని తెలిపారు.



# గోసంరక్షణ ప్రాతి మానవుడి బాధ్యత

## -కీర్తిరాజదాస్ ఇస్కాన్ ధర్మప్రచారకులు.



ఆలూరు. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):మన సంస్కృతిలో గోవుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉన్నదని, అటువంటి గోసంపదను రక్షించుకుంటేనే మన సంస్క ృతిని రక్షించుకున్న వారమవుతామని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనం చేశారు. శుక్రవారం గోమాతకు పూజలు నిర్వహించి భక్తులందరితో ఈ దేశానికి, ధర్మానికి మూలాధారమైన గుడిని, గోవులను రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి నాలుగు రోజులపాటు కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# దేశ జాతీయ ఐక్యత కోసం యువత పాటుపడాలి





## -డాక్టర్ రామకృష్ణారెడ్డి చైర్మన్

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):శ్రీ రామక ృష? అటానమస్ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి జాతీయ ఏకతా దినోత్సవం సందరరేగా కళాశాలలో శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి రామక ృష? విద్యా సంస్థల అధినేత రామక ృష? రెడ్డి అధ్యక్షత వహించారు.ముందుగా రామక ృషా?రెడ్డి ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య నిమ్మకాయల సుధాకర్ నాగేశ్వరరావు అధ్యాపకులు తదితరులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల పుష్పాలు సమర్పించి నివాళు లర్పించారు.కళాశాల విద్యార్థిని విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితము స్వాతంత్ర సూార్తి అంశాలపై చక్కగా మాట్లాడారు. విద్యార్థులు అబ్దుల్ రెహమాన్,పల్లవి, చైతన్య,విజయ్, సమీరా, సాయి మీనాక్షి, మదర్ భాష, వెంకటేష్, భవ్య శ్రీ ,వినయ్ కుమార్,కావ్య, శశిధర్, మూర్తి ఇంకా కొంతమంది విద్యార్థులు చక్కగా ప్రసంగించారు. అక్టోబర్ 31:దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఇనుప పురుషుడు ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జన్మదినం సందరరేగా నంద్యాల శ్రీ రామక ృష? ఆటోనమస్ డిగ్రీ కళాశాలలో జాతీయ ఏకతా దినోత్సవం సందరరేగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ 562 స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాది వేశారు.ఆయన ఆత్మవిశ్వాసం, ద ృఢ సంకల్పం ప్రతి విద్యార్థికి సూార్తిదాయకం" అని పేర్కొన్నారు. సువిశాల భారతదేశాన్ని ఆవిష్కరించిన రాజకీయ దురంధరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. దాదాపు 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి క ృషిచేసిన మహానీయుడు. ఇలాంటి మహానుభావులు జీవిత చరిత్రలు విద్యార్థులు చదివినప్పుడు ఎంతో సూార్తి పొందుతారని తద్వారా మీరు కూడా గొప్ప నాయకులుగా గొప్ప నాయకత్వంతో ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆ ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.




# మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలుగా పార్లపల్లి లక్ష్మీ ప్రసన్న

## శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు అక్కల రెడ్డి నారాయణరెడ్డి,అక్కల రెడ్డి భాస్కర్ రెడ్డి



అనంతసాగరం అక్టోబర్ 31 నంది పత్రిక: వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు పార్లమెంట్ మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో మండల కన్వీనర్ బిజివేముల పిచ్చి రెడ్డి ప్రోత్సహంతో అనంతసాగరం మండల వైసీపీ మహిళా మండలి అధ్యక్షురాలుగా పార్లపల్లి లక్ష్మీప్రసన్న నియమించడం జరిగింది. ఈ శుభసందర్భంగా ఆమెకు వైసీపీ సీనియర్ నాయకులు అక్కలరెడ్డి నారాయణ రెడ్డిఅక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి అభినందనలు తెలిజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారిరువూరు మాట్లాడుతూ శంకర్ నగరం గ్రామానికి చెందిన పార్లపల్లి లక్ష్మీ ప్రసన్న వైసీపీ పార్టీని నమ్ముకొని మొదటినుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రతినిత్యం పార్టీ జండాను మోసే కార్యకర్తలలో ఒకరని కార్యకర్తలను గుర్తించడంలో పైస్థాయి లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గం స్థాయిలో మేకపాటి కుటుంభం మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకుందని కార్యకర్తల మనుగడను పెంపొందించే దిశగా నాయకుల పాలన వర?నాతీతం అని ఆయన కొనియాడారు.అదేవిదంగా మండల వ్యాప్తంగా పలు విభాగలలో ఎన్నికకాబడిన అందరికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు అని అక్కలరెడ్డి నారాయణ రెడ్డి,అక్కల రెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# వరద రక్షణ గోడ నిర్మించి నంద్యాలను వరద ముప్పు నుంచి కాపాడాలని సిపిఎం వినతి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):చామకాలువ, కుందూ నది, మద్దిలేరు వాగుల వెంట రక్షణ గోడను నిర్మించి నంద్యాల పట్టణాన్ని వరద ముప్పు నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జీరో హవర్లో కౌన్సిలర్ల సమక్షంలోనే మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా కి, మునిసిపల్ కమిషనర్ శేషన్న కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పుల్లా నరసింహులు వీరితో పాటు రామక ృష?,పరమేష్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి వరద వచ్చిన ప్రతిసారి లోతట్టు ప్రాంతాలైన విశ్వనగర్, సలీం నగర్, శ్యామ్ నగర్, ఎన్జీవోస్ కాలనీ రోడ్డు, సిపిఎం ఆఫీస్ ఏరియా, బయటిపేట, హరిజన పేట, వైఎస్సార్ నగర్ లాంటి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అవుతున్నాయి. వాటి వలన ప్రజలకు తీవ్రమైన ప్రాణ నష్టం,ఆస్తి నష్టం వాటిల్లుతుంది కనుక చామకాలువ,కుందూ నది, మద్దిలేరు వాగుల వెంట వరద రక్షణ గోడను నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించాలని సిపిఎం పార్టీగా 72 గంటల దీక్ష, 48 గంటల పాటు దీక్ష లతోపాటు అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయితే అప్పుడు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుండి నిధులను సాధించుకున్న వాటిని నేటి వరకు పూర్తిగా వినియోగం చేయకపోవడం వలన ప్రతిసారి రక్షణ గోడ కోసం వచ్చిన నిధులు వెనక్కి పోతున్నాయి. పాలకుల నిర్లక్ష్యం వలన ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు కావున వరద రక్షణ గోడ ను నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి నిధులను తీసుకువచ్చిన వెంటనే పనులను యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టాలని, అదేవిధంగా ఇప్పటికే వరదల వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఇచ్చి వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.






# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ.

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 కందిమల్లయపల్లి జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠములో వీరబ్రహ్మేంద్ర స్వామివారిని మరియు శ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్పర్సన్ కే పార్వతమ్మ మరియు కడప జిల్లా కార్పొరేషన్ డైరెక్టర్ వడ్ల శ్రీనివాస్ ఆచారి మఠానికి చేరుకున్న చైర్మన్ పార్వతమ్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు అర్చకులు స్వామి వారికి పూజలు చేసితీర్థ ప్రసాదాలు చైర్మన్ పార్వతమ్మకు అందజేశారు . ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాలకు స్వామివారు నివసించిన నివాసగ ృహం పడిపోయిన విషయము విది తమే ఆ నివాస గ ృహాన్ని అధికారులు స్వామివారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి సందర్శించి ఈ సందరరేగా చైర్పర్సన్ మాట్లాడుతూ స్వామి వారు నివసించిన గ ృహమును గతంలో ఉన్నట్లుగానే పునరుద్ధరణ చేయాలని భక్తుల మనోభావాలు అనుగుణంగా నిర్మించాలని స్వామి వారు వాడిన పరికరములను ఒక మ్యూజియం గా ఏర్పాటు చేసి అందులో ఉంచాలన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి మఠం జగన్మాత ఈశ్వరి మహాదేవి మఠం పరిసర ప్రాంతాలను గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివ ృద్ధి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కె సత్యనారాయణ శోభన్ బాబు సుతారి రాఘవేంద్ర ఆచారిగారు. కె రామాచారి విశ్వకర్మ. బంగారు విశ్వరూప ఆచారి . వీరభద్ర స్వామి . సంపత్ స్వామి వీరంబుట్లయ్య స్వామి. దత్తాత్రేయ స్వామి సుంకు సురేష్ తదితరులు పాల్గొన్నారు





# జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైఎస్ఆర్ కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్31:నంది పత్రిక జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ మొదటి వారం నాటికి అన్ని మండలాలలో అందుబాటు లోకి వచ్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్ నందు సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా స్మార్ట్ కిచెన్లు అన్ని మండలాల్లో ఏర్పాటుకు సంబంధించి 33 స్మార్ట్ కిచెన్ ల ఏర్పాటు లో 23 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత ఆర్డిఓలను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందిస్తున్న పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు పాఠశాలలోనే డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం ద్వారా అందించే భోజనాన్ని తింటున్నదీ, లేనిది అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల కొనుగోలు సంబంధిత అంశాల పై డిఆర్డిఏ అధికారులు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వైద్యం పేరుతో నిలువు దోపిడీ

- బోర్డు మీద స్పెషలిస్టుల పేర్లు వైద్యం చేసేది ఆప్తాల్మిక్
- ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేస్తూ ఉచితం అనే ప్రచారం
- హై కాస్ట్ లో మందులు, అద్దాలు
- ఆసుపత్రికి ఎలాంటి గుర్తింపు లేదు

**పోరుమామిళ్ల, అక్టోబర్ 31( నంది పత్రిక):** అభిలాష్ ఐ క్లినిక్ పేరుతో పోరుమామిళ్ల పట్టణంలోని పార్థ హోటల్ ఎదురుగా వున్న ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్లు దుకాణం (బ్రాంచ్ ) ఒక సంవత్సరం క్రితం ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇక్కడకు ఐ డాక్టర్లు ప్రతి గురువారం వస్తారట. వారి మనుషులు ఇక్కడ బ్రాంచ్ నిర్వహిస్తున్నారు. పోరుమామిళ్ల చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్లి ఏదో ఉచిత క్యాంపులు నిర్వహిస్తారట. ఈ ఉచిత క్యాంపుల ప్రధాన ఉద్దేశ్యం తద్వారా అవగాహనలేని గ్రామీణ ప్రజలను పోరుమామిళ్ల బ్రాంచ్ కు రప్పించడం కన్సల్టేషన్ అని, చెకప్ లు అని, మందులు అని, అద్దాలు అని ఆపై ఆపరేషన్ ల పేరుతో ప్రొద్దుటూరుకు రప్పించుకోవడం జరుగుతోంది. డాక్టర్ రాకున్నా...వస్తున్నారని రోగులను మభ్యపెడుతూ వారివద్ద నుంచి కన్సల్టేషన్ ఫీజు వసూలు చేయడం, డాక్టర్ చేయాల్సిన చెకప్ లు ఈ బ్రాంచ్ ను మేనేజ్ చేస్తున్న అప్తాల్మిక్ పెదరాయుడు అనే వ్యక్తి చేయడం, మందులు ఇవ్వడం, అద్దాలు ఇవ్వడం లాంటి అన్ని పనులు చేయడం జరుగుతోందని ఆసుపత్రికి వచ్చిన రోగులు చెబుతున్నారు. సుధీర్ అనే వ్యక్తి ఓపీ, అద్దాలు, మందులు, క్యాష్ మెయింటెన్ చేయడం జరుగుతోంది. పోరుమామిళ్ల ప్రాంతంలో కంటికి సంబంధించి స్పెషలిస్ట్ డాక్టర్ లేక పోవడం వల్ల వీళ్ళ దుకాణం సంవత్సరం నుంచి మూడు పువ్వులు, ఆరు కాయలు లాగా విజయవంతంగా నడుస్తోంది. చివరకు పండు మాగితే రాలిపోయెందుకు సిద్ధమయినట్లు నష్టపోయిన రోగుల వల్ల మొత్తం విషయం బయటకు రావడం జరిగింది. హాస్పిటల్ వద్ద వున్న బోర్డు లో డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ గురు అభిలాష్ (తండ్రీ కొడుకులు) అని కంటి స్పెషలిస్టుల పేర్లు పెట్టడం జరిగింది, స్పెషలిస్టులు అని నమ్మి వస్తున్న వందలాది మంది రోగులను నిలువునా దోచేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందులు, డ్రాప్స్ విపరీతమైన ధరల్లో ఉన్నాయని, అంత డబ్బు పెట్టి తీసుకున్న సరిగ్గా పనిచేయడం లేదని, అద్దాలు అని చెప్పి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆ అద్దాలు కూడా సరిగ్గా లేవని రోగులు వాపోతున్నారు. ఈ గురు అభిలాష్ కంటి ఆసుపత్రికి ఎటువంటి గుర్తింపు లేదు, ఈ ఆస్పత్రిలో అప్తాల్మిక్ గా పని చేస్తున్న పెదరాయుడు అనే వ్యక్తికి కూడా ఎలాంటి సర్టిఫికెట్ లేదు. సర్టిఫికెట్ గురించి అడిగితే పొద్దుటూరులో ఉంది అక్కడ ఉంది ఇక్కడ ఉంది అని దాట వేయడం జరిగింది. ఇక్కడ జరుగుతున్న తతంగం గురించి ప్రొద్దుటూరు లో ఉన్న డాక్టర్ గురు అభిలాష్ దృష్టికి తీసుకుపోగా... ఈరోజు నేను రావడం లేదని నేను వస్తున్నట్లు చెప్పి కన్సల్టేషన్ ఫీజులు వసూలు చేయడం, పరీక్షలు చేయడం తప్పేనని ఎవరి డబ్బులు వాళ్ళకి ఇప్పిస్తానని అన్నారు.




ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆపరేషన్లు చేస్తూ ప్రభుత్వం నుంచి డబ్బులు వసూలు చేసుకుంటూ ఏదో ఉత్తి పుణ్యానికి ఫ్రీగా చేస్తున్నట్లు డాక్టర్ గురు అభిలాష్ చెప్పడం, ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం విషయాన్ని డిఎంహెచ్ఓ నాగరాజు దృష్టికి తీసుకుపోగా పోరుమామిళ్లలో ఉన్న అభిలాష్ కంటి ఆసుపత్రికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఇవ్వలేదని విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజలకు డిపాజిట్ డబ్బులు వెనక్కి ఇవ్వకపోతే ఆందోళన నిర్వహిస్తాం

### -ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా కార్యదర్శి.

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):** ఆళ్లగడ్డ తాలూకా దొర్నిపాడు గ్రామ ప్రజలనుండి హెల్త్ అండ్ వెల్త్ కంపెనీ యజమాన్యం మహేశ్వర్ రెడ్డి వీరారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి డిపాజిట్ రూపంలో కోట్లాది రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పడంతో ఆర్థిస్తున్న దుర్నిపాడు బాధిత ప్రజలు నాలుగు రోజులపాటు గ్రామంలో ఆందోళన నిర్వహిస్తే ఆందోళనకు పోలీస్ యంత్రాంగం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించిన ప్రజలకు నేడు పోలీసు అధికారులు చేతులెత్తేయడంతో దిక్కుతోచని ప్రజలు వేలాదిమంది నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించగా బాధిత కుటుంబాలకు డిపాయి డబ్బులు కోట్లాది రూపాయలు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగం తిరిగి ఇప్పించేంత వరకు వారికి సిపిఐ జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.దొర్ని పాడు భాధిత ప్రజలు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ నాగరాముడు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు. శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో హెల్త్ అండ్ హెల్త్ కంపెనీ లాంటి మోసపూరితమైన కంపెనీలు పుట్టగొడుగుల వెలిసి ప్రజలకు అనేక ఆశలు చూపి కోట్లాది రూపాయలు డబ్బులు డిపాజిట్ చేసుకొని వసూలు చేసుకున్న డబ్బులను వారి వారి బంధువుల పేరిట డిపాజిట్ చేపించుకొని కంపెనీలు బోర్డు తిప్పేయడము దుర్మార్గమని పోలీస్ యంత్రాంగము ఏమాత్రం ఇటువంటి కంపెనీల పైన కఠిన



చర్యలుచేపట్టకపోవడంతో ప్రజలు కూడా మోసపో తున్నారని ఆవేదనతో అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా ఉన్నతాధికారులు హెల్త్ అండ్ వెల్త్ కంపెనీ యాజమాన్యులు మహేశ్వర్ రెడ్డి వీరారెడ్డి నాగేశ్వర్ రెడ్డి ప్రజల నుండి డిపాజిట్లు ద్వారా వసూలు చేసిన డబ్బులను బాధితులకు అందించాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ వలసి వస్తుందని అధికారులను హెచ్చరించారు.

# హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులకు న్యాయం చేస్తాం




### బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, నంది పత్రిక:-** దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అడిషనల్ ఎస్పీ ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలిప్పిస్తామని నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన గానీ, అశాంతి గానీ చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తుదకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నిబంధనల మేరకు భవన నిర్మాణాలు చేస్తే శక్తి వినియోగం తగ్గుతుంది.

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 31నంది పత్రిక** ప్రభుత్వ నిబంధనల మేరకు నగరంలో భవన నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం తగ్గించుకోవచ్చునని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కచ్చపి ఆడిటోరియం నందు విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం తిరుపతిలో జోనింగ్ నియమాలు - శక్తి సామర్థ్య అధ్యయనం పై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో శక్తి వినియోగం ఏ మేరకు జరుగుతోందనే విషయంపై స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం సర్వే నిర్వహించారని తెలిపారు. నగరంలో నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం ఎక్కువ అవుతోందని అన్నారు. ప్రభుత్వం తిరుపతి నగరంలో పచ్చదనం పెంచి కాలుష్యం రహిత నగరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. నగరంలోని అందరూ పి.ఎం. సూర్య ఘర్ సోలార్ వినియోగిస్తే పర్యావరణ పరిరక్షణ కు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ అమృత్ సెంటర్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్ ఫర్ కేపాసిటీ బిల్డింగ్ ఆధ్వర్యంలో, గృహనిర్మాణ%--%నగర వ్యవహారాల మంత్రిత్వశాఖ (మోహువా) నిధులతో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ( ఎస్ పి ఏ ), "ఎనర్జీ ఎఫిషియెన్సీ కన్సిడరేషన్స్ ఇన్ జోనింగ్ రెగ్యులేషన్స్ %--% ఎ స్టడీ ఆఫ్ తిరుపతి" అనే ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. నగరంలో శక్తి వినియోగంపై సుమారు ఏడు నెలల పాటు సర్వే నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం ఎక్కువ అవుతోందని తెలిపారు. నగరపాలక సంస్థ, తుడా పరిధిలో ఆగస్టు నెలాఖరు నుండి శాటిలైట్ ద్వారా భవన నిర్మాణాలు గుర్తించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులతో భవన నిర్మాణాలు సాగిస్తే శక్తి వినియోగం తగ్గుతుందని తెలిపారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కార్యశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సిపీఓ దేవికుమారి, నగరపాలక సంస్థ ఎస్ఈ లు మూర్తి, మధు, మునిసిపల్, తుడా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ: ..... ప్రిన్సిపల్,సంగేపు నాగేశ్వర రావు..



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 31 (నంది పత్రిక):** విజయవాడలో అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో, రుద్రవరం ఆదర్శ పాఠశాల %ఓ% జూనియర్ కళాశాల విద్యార్థిని ఐ. మహేశ్వరి అదుశ ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం అని పేర్కొన్నారు. జె.డీ శైహారా సుల్తానా ,జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి , శంకర్ ప్రసాద్ మండల విద్యశాఖాధికారులు,అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.మరి ముఖ్యంగా ఈ విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు నీ ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విద్యార్థినిని, ఉపాధ్యాయ బృందం, సహ విద్యార్థులు హర్షంగా అభినందించారు.

## జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక సందర్శన



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 31:** నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయ్ శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవళాపురం గ్రామాన్ని సందర్శించారు. గత రెండు రోజుల క్రితం మంతా తుఫాను ప్రభావం కారణంగా గ్రామమంతా నీటి మునక కు గురి అయింది. ఇలాంటి పరిస్థితులలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను డిపిఓ పరిశీలించారు. చిన్నదేవళాపురం గ్రామం నుండి బరకల వరకు ఉన్న రోడ్డు పూర్తిగా కోతకు గురైన విషయాన్ని కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సర్పంచ్ ఆలపాటి మధు జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, ఎంపీడీఓ గాయత్రి, గ్రామ విస్తరణ అధికారి రమా కృష్ణ?వేణి తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

**అస్వస్థకు గురైన పంచాయతీ కార్యదర్శి** నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి శేషు కుమారి అస్వస్థకు గురయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి గ్రామానికి వస్తున్నారని సమాచారం అందడంతో ఒత్తిడికి గురైన కార్యదర్శి స్పృహ తప్పి పడిపోయారు. పలువురు గ్రామస్తులు సిబ్బంది వెంటనే ఆమెను నంద్యాల లో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం కార్యదర్శి కోలుకుంటున్నారు. గత కొద్ది రోజుల నుండి కార్యదర్శి శేషు కుమారి అనారోగ్యంతో బాధపడుతున్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి నివాళి

### -ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి


### -స్వాతంత్ర్యం తర్వాత భారతదేశాన్ని పటిష్ట పరిచిన మహోన్నతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్: డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):** శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ప్రథమ హోం శాఖ మంత్రి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా స్థానిక కళారాధన,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కళారాధన, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళారాధన ప్రధాన కార్యదర్శి,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ? మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర్యం తర్వాత 500 కు పైగా స్వతంత్ర సంస్థానాలను, నైజాం ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసి దేశాన్ని పటిష్టపరచిన మహోన్నతుడని కొనియాడారు. బార్డోలీ సత్యాగ్రహానికి నాయకత్వం వహించి, మహాత్మా గాంధీ ముఖ్య అనుచరుడిగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర వహించిన మహనీయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సర్దార్ పటేల్ స్పూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో సర్దార్ సరోవర్ ప్రాజెక్టు సమీపంలో సర్దార్ పటేల్ భారీ విగ్రహాన్ని సమైక్యతకు ప్రతీకగా నిర్మించి సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకాలు చిరస్మరణీయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పి.వి. రమణయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రంగస్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు రామయ్య, వెంకటరమణ, కార్యాలయ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్ బి సి ఎల్, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేసిన జెసి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, నంది పత్రిక:-** జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఏపీ ఎస్ బి సి ఎల్ మరియు ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్... డిపోలో ఉన్న ఐ ఎం ఎఫ్ ఎల్ మరియు బీర్ స్టాక్ యొక్క స్టాట్లను క్షుణ?ంగా పరిశీలించి స్టాక్ యొక్క ఓపెనింగ్ బ్యాలెన్స్ చెక్ చేయడం జరిగింది. డిపో లో ఉన్న రికార్డులన్నింటినీ క్షుణ?ంగా పరిశీలించారు. అలాగే డిపో సేల్స్, ఏపీ సురక్ష యాప్, గురించి డిపో మేనేజర్ నాగేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో పరిసరాలను కలియతిరిగి ఐ ఎం ఎల్ మరియు బీర్ లోడింగ్ అన్ లోడింగ్ కేసులకు సంబంధించి అక్కడి సిబ్బందికి పలు అంశాలు తెలియజేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారులకు మునగ రైతుల గోడు పట్టదా?



### ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు.

**కొత్తపల్లి - నంది పత్రిక :** మొంతి తుఫాన్ దాటికి మండలంలోని ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం ఎర్రమటం గ్రామాల్లో మునగ చెట్లు మొత్తం కూలిపోయి నష్టం జరిగితే హార్టికల్చర్ అధికారులు రైతుల వైపు కన్నెత్తి చూడడం లేదని మునగ రైతుల గోడు అధికారులకు పట్టదా? అనిఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుఏ రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు విమర్శించారు శుక్రవారం రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం గ్రామాల్లో తుఫాన్ దాటికి దెబ్బతిన్న మునగ తోటలను పరిశీలించడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం ఎర్రమటం గ్రామాల్లో దాదాపు 500 ఎకరాలకు పైగా రైతులు మునగలు సాగు చేశారు మొంతి తుఫాన్ దాటికి మునగ చెట్లలన్ని నేల వాలి పంట చేతికి వచ్చే సమయంలో కూలిపోయాయి ఎకరాకు దాదాపు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మునగ రైతు తీవ్రంగా నష్టపోయారు జిల్లా కలెక్టర్ నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పత్రికల ప్రకటనలకే పరిమితమైంది స్థానికంగా ఉన్న హార్టికల్చర్ అధికారులు గానీ అగ్రికల్చర్ అధికారులు గానీ నష్టపోయిన పంటల వైపు కన్నెత్తి చూడడం లేదనిఆరోపించారునష్టపోయినపంట పొలాల వైపు కన్నెత్తి చూడని అధికారులు ఎలాంటి నష్టం జరగలేదని ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపి నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు జిల్లా ఉన్నతాధికారులు తుఫాన్ దాటికి కూలిపోయిన మునగ తోటలో పర్యటించి నష్టపోయిన మునగ రైతులను ఆదుకోవాలని ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవ రాయుడు వెంకటేశ్వర గౌడ్ ముసలమడుగు వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా ముసలమడుగు గ్రామ సర్పంచ్ జమ్మిలాబీ మాజీ ఎంపీటీసీ నూరు ముర్తుజా అచ్చన్న జయన్న మౌలాలి రామక ృషా?రెడ్డి శిల మేరమ్మ ఆలం కన్నా అబ్దుల్ హుస్సేన్ రహంతుల్లా గఫూర్ తదితరులు పాల్గొన్నారు







# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం**
**24 ఎస్సీ,ఎస్టీ ట్రాన్స్పోర్ట్ వాహనాలకు రూ. 2.75 కోట్ల మేర రాయితీలు మంజూరు.**
**పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ 67.62 లక్షల మేర రాయితీలు మంజూరు**
**ఉద్యం రిజిస్ట్రేషన్ లపై అవగాహన వర్క్ షాప్ లు**
**పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన పూర్తిచేయండి**

**వైఎస్ఆర్ కడప జిల్లాచీఫ్, అక్టోబర్ 31: నంది పత్రిక** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్త ృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివ ృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివ ృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27%డ%2024- 29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 24 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 2.75 కోట్లు రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.67.62 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు. ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 అవగాహన వర్క్ షాపులు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన నిమిత్తం ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్ లపై 14 వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి,లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెలేూరే డిడి సరస్వతి, డిఆర్డిఏ వీడి రాజ్యలక్ష్మి ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మీ డబ్బు మీ హక్కు నినాదంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమ పోస్టల్ విడుదల చేసిన: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 31 :నంది పత్రిక** ""మీ డబ్బు - మీ హక్కు"" నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు ప్రారంభించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి పోస్టల్ విడుదల చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు, ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందరాల్లో ఈ ఆస్తులు లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లైమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలతో సులభంగా క్లైమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. నవంబర్, 1వ తేదీ కలెక్టరేట్ లోని గోదావరి కానారేన్స్ హాలు వద్ద ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు లీడ్ బ్యాంకు మేనేజర్ తో పాటు జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను నివ ృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మరియు ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెర్సనల్ బ్రాండింగ్ పై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 31 . (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాల లింకేదిన్నోవేషన్ ఇన్స్పిరషన్ ఇన్నోవేటివ్ కెరీర్ త్రౌగ్ పెర్సనల్ బ్రాండింగ్" పై ఒక రోజు కార్యక్రమ శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాల ు బేసిక్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, ఇన్స్టిట్యూషన్'స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీఎ) సెల్ మరియు ఇంగ్లీష్ క్లబ్ సంయుక్తంగా లింకెడిన్నోవేషన్ ఇన్స్పిరషన్ ఇన్నోవేటివ్ కెరీర్ థ్రౌగ్ పెర్సనల్ బ్రాండింగ్" అనే అంశంపై ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మైత్రి కుర్ర ఫౌండర్ ఆఫ్ లింక్డ్ ఇన్స్పైర్ కమ్యూనిటీ, గూగుల్ స్టూడెంట్ అంబాసడర్ మరియు పెర్సనల్ బ్రాండింగ్ స్ట్రాటజీస్ హాజరై, విద్యార్థులకు వ్యక్తిగత బ్రాండింగ్ ద్వారా లింక్డిన్ వేదికను ఉపయోగించి కెరీర్ను ముందుకు తీసుకెళ్లే మార్గాలపై విలువైన సూచనలు అందించారు. ఆమె ప్రసంగం విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను, ప్రేరణను కలిగించింది.బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డా. బి. శేషయ్య మాట్లాడుతూ, "విద్యార్థులు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించాలంటే కేవలం విద్య సరిపోదు, తాము నేర్చుకున్న నైపుణ్యాలను స ృజనాత్మకంగా వ్యక్తపరచడం ముఖ్యం'' అని పేర్కొన్నారు.ఆయన ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల వ్యక్తిత్వాభివ ృద్ధికి ఎంతో ఉపయోగకరంగా అభివరి?ంచారు.కార్యక్రమ సమన్వయకర్త లవణ్య , ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, విద్యార్థులకు వ్యక్తిగత బ్రాండింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆమె విద్యార్థులను ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనమని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో 700 మందికి పైగా విద్యార్థులు పాల్గొని, చురుకైన ఇంటరాక్షన్ సెషన్లో భాగస్వామ్యమయ్యారు.విద్యార్థులు రిసోర్స్ పర్సన్తో ప్రశ్నలు అడిగి, తమ అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమం చివరలో వోటు ఆఫ్ థాంక్స్తో ముగిసింది. మొత్తం మీద, ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణాత్మకంగా, విజ్ఞానపరంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.



# భీమవరం రూరల్ లో తుఫాన్ కారణంగా ముంపు గురైన ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన..









**గూట్లపాడు శివారు, కొత్త పూసల మర్రు, దొంగపిండి ప్రాంతాలు**
**కొద్దిపాటి వర్షాలకే నీటి ముంపుకు కారణాలను తెలుసుకునేందుకు ఉప్పుటేరులో పంటుపై ప్రయాణం**
**ఉప్పుటేరులో గంటసేపు పంటులో ప్రయాణించి స్లూయిస్ ని చేరుకొని క్షేత్రస్థాయిలో స్లూయిస్ పరిశీలన..**
**వెంటనే స్లూయిస్ ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు**
**ముంపు ప్రాంతాలలో శాశ్వత చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, ప్రస్తుతం చేయగలిగిన పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు..**
**కాలువలు, డ్రైయిన్లు ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు..**
**కొందరి స్వార్థం, మరికొందరి ఇబ్బందికి గురి చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అధికారులపై ఆగ్రహం..**
**వాస్తవంగా ఉండాల్సిన డ్రైయిన్ల వెడల్పుకు మార్కింగ్ ఇచ్చి వెంటనే ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఆదేశాలు**
**భవిష్యత్తులో నీటి ముంపుకు గృహాలలో నీళ్లు చేరాయి అనే మాట వినిపించని విధంగా శాశ్వత చర్యలు ఉండాలని అధికారులకు ఆదేశాలు.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 31,నంది పత్రిక** శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం రూరల్ ప్రాంతంలోని గూట్లపాడు శివారు, కొత్త పూసల మర్రు, దొంగపిండి, నాగిడి పాలెం, తోక తిప్ప ప్రాంతాలలో అధిక వర్షాలకు ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపు గురైన ప్రాంతాలను విస్త ృత స్థాయిలో కలియతిరిగి స్థానిక నివాసితుల నుండి సమస్యలను, ముంపుకు గురవ్వడానికి గల కారణాలను, పరిష్కార మార్గాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పర్యటించిన గ్రామాలలో ప్రధానంగా ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా కొద్దిపాటి వర్షానికే మా నివాస ప్రాంతాల చుట్టూ వద్దకు నీరు చేరుతుందని ఆవేద వ్యక్తం చేశారు. త్రాగడానికి మంచి నీళ్లు రావడంలేదని, వచ్చిన అవి కనీసం వాడుకోవడానికి కూడా వీలు కాని విధంగా ఉన్నాయని, త్రాగునీటికి వాటర్ టిన్ లు తెచ్చుకొని కోరుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తొలుత గూట్లపాడు శివారు కోతిమొగ డ్రైయిన్ వద్ద వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. కోతిమొగ డ్రైయిన్ ఆనుకుని ఆక్రమణ కారణంగా డ్రైయిన్ సాఫీగా నీటిపారుదల లేదని దీని కారణంగా ఈ ప్రాంతమంతా నీటి ముంపుకు గురవుతుందని స్థానికులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వాస్తవంగా డ్రైయిన్ వెడల్పు ఎంత ఉండాలి, ఎంత మేరకు ఆక్రమణలకు గురైంది సర్వే చేసి, మార్కింగ్ ఇచ్చి అక్రమణలను వెంటనే తొలగించాలని తొలగించాలని ఇరిగేషన్ అధికారులను, తహసిల్దార్లను ఆదేశించారు. మార్గం మధ్యలో కొత్తచేడు, బందాల చేడు ట్రైయిన్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కొత్త పూసల మర్రు కాలని సందర్శించి అక్కడ నీటి ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. చిన్నపాటి వర్షానికే ఈ ప్రాంతమంతా మునిగిపోతుందని, త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, పాములు వస్తున్నాయని, స్లూయిస్ సమస్య కారణంగా బ్యాక్ వాటర్ వస్తుందని, కరెంటు స్తంభాలు పాడైపోయాయని, తదితర సమస్యలను వారు జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే మరి కొన్ని రోజులు పునరావస కేంద్రాన్ని కొనసాగించాలని ఆర్డీవోకు సూచించారు. వైద్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం దొంగపిండి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నిలిచిన నీటిని పరిశీలించి, తుఫాను సమయంలో ఎన్ని అడుగుల మేరకు నీరు వచ్చింది అని హెచ్ఎం ను ఆరా తీశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దొంగపిండి వద్ద బొండాడ ట్రైయిన్ లో ఒక గంట సేపు పంటుపై ప్రయాణించి క ృష? జిల్లా లక్ష్మీపురం వద్ద ఉప్పుటేరులో బొండాడ డ్రైయిన్ కలిసే ప్రాంతానికి చేరుకొని అక్కడ స్లూయిస్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులను స్లూయిస్ వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్లూయిస్ వినియోగంలో తెచ్చేందుకు అవసరమైన నిధులను సమకూర్చడం జరుగుతుందని తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్లూయిస్ వినియోగంలో ఉంటే బ్యాక్ వాటర్ ను అరికట్టవచ్చని, తద్వారా బొండాడ ప్రాంతంలో నీటి ముంపుకు కొంత పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం నాగిడి పాలెంలో బొండాడ డ్రైయిన్ నుండి గ్రామంలోకి నీరు వచ్చిన ప్రాంతాన్ని, మందచేడు లాక్స్ ను పరిశీలించారు. లాక్స్ వద్ద అవసరమైన మరమత్తులను వెంటనే చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందరరేలో స్థానిక ప్రజలు మాట్లాడుతూ నాగిడి పాలెం, రెడ్డిపాలెం, నాగేంద్రపురం మూడు గ్రామాలు త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నామని, నాగిడి పాలెం, రెడ్డిపాలెం లో వాటర్ ట్యాంకులను నిర్మించాల్సి ఉందని, నాగేంద్ర పురంలో మైక్రో ఫిల్టర్ లను అమ ృత్సవస్తుందని 90 శాతం పైగా పనులు పూర్తయి నిలిచిపోయాయని తెలిపారు. ఒక వారం రోజుల్లోగా తాగునీటి సమస్యను పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని, స్వఛమైన తాగునీరు కూడా అందించకపోతే ఎలా అని ప్రశ్నించారు. నీటి కారణంగా అనేక జబ్బులను ఎదుర్కోవాల్సి వస్తుందని, తాగునీటికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గొల్లవారిని తిప్పలో పీహెచ్సీ లేని కారణంగా అనారోగ్యం వచ్చిన, మహిళలకు ప్రసవం వచ్చిన తుందుర్రు తీసుకెళ్లవలసి వస్తుందని, త్రీఫేస్ కరెంటు అవసరం ఉందని, కరెంట్ పోల్స్ ను మార్చడంతో పాటు, కరెంటు వైర్లను కూడా మార్చాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకు రావడం జరిగింది. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తోకతిప్ప గ్రామంలో ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి స్థానిక ప్రజలతో ముంపుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామంలో ఆన్ నోటిఫైడ్ డ్రయిన్ వలన నిరంతరాయంగా నీళ్లు నిలబడి ఉండడం, కొద్దిపాటి వర్షానికే రోడ్లు కూడా మునిగిపోవడం పెద్ద సమస్యగా ఉందని తెలిపారు. డ్రైయిన్ వలన ఏమి ఉపయోగం లేదని స్థానిక ప్రజలు కూడా కలెక్టర్ ద ృష్టికి తీసుకురావడంతో డ్రైయిన్ వాటర్ ను తొలగించడం లేక మెరక చేయడం, లేక ఏదైనా పరిష్కార మార్గాన్ని ఆలోచించి నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట క్షేత్రస్థాయి పరిశీలనలో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఇరిగేషన్ శాఖ కెనాల్స్ ఈఈ యు.రమేష్, డ్రైయిన్స్ ఈఈ రుద్ర నరసింహ అప్పారావు, కెనాల్స్ డిఈ పి ఎన్ వి వి ఎస్ మూర్తి, ఏఈ జయప్రకాష్, ఏఈ డ్రైయిన్స్ ఎండి ఖాదర్, హౌసింగ్ ఏఈ వి.శశి కుమార్, భీమవరం ఎంపిడిఓ గంగాధర్ రావు, దొంగ పిండి సర్పంచ్ బొడ్డు రేవతి, మాజీ సర్పంచ్ నాగిడి ముత్యాలరావు, జడ్పీ స్కూల్ హెచ్ఎం జె.వీరభద్రం, పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్య, స్థానిక పెద్దలు తిరుమాని శ్రీరాములు, స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ సంస్థలు వారికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా స్వశక్తితో జీవించే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## బాల్య వివాహాల నిరోధానికి ప్రజలకు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. గృహహింస, మహిళలపై లైంగిక వేధింపులను సహించేది లేదు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 31నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లాలో మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పథకాల కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి స్వతంత్రులుగా జీవించే విధంగా తీర్చిదిద్దేందుకు పిల్లల సంరక్షణ సంస్థలు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ రోజు 12 బాలల సంరక్షణ సంస్థలకు లైసెన్స్ పత్రాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థల్లో 654 మంది పిల్లలు ఆశ్రయం పొంది విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు వారి సమీప బంధువులు సంరక్షణలో ఉంటారని అటువంటి వారిని గుర్తించి వారిని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా చూడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. కొంతమంది తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్తూ వారిపిల్లలను దగ్గర బంధువుల వద్ద ఉంచుతున్నారని, ఆ పిల్లలకు తగినంత రక్షణ లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడుతున్నారన్నారు. ఇటువంటి వారిని గుర్తించి సరైన మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాల నిరోధానికి గ్రామాలలో, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గృహహింస, లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా వంటి హింసకు గురైన మహిళలకు సమగ్ర సేవలు అందించడానికి మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2015 లో వన్ స్టాప్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో న్యాయవాదులు, కౌన్సిలర్స్, వైద్య నిపుణులు ఉంటారని, వీరు మహిళ బాధితులకు వివిధ రకాల సేవలు అందిస్తారన్నారు. బాధిత మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి జీవనోపాధి కల్పించేందుకు చర్య తీసుకుంటారన్నారు. మహిళల, పిల్లల




హక్కుల చట్టాలపై అవగాహన కలిగించేందుకు మండల స్థాయి, పాఠశాలల్లో 53 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఆపద సమయంలో 181 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేస్తే తక్షణమే రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి ఆర్.రాజేష్, జిల్లా వైద్య శాఖ అధికారి జి.గీతా బాయి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, చైల్డ్ కేర్ సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు ఉచిత 'టెట్' కోచింగ్

**-ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ కు ఏర్పాట్లు**

**-మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి . అక్టోబర్ 31 . (నంది పత్రిక ):** రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించబోయే టెట్ పరీక్షకు హాజరయ్యే మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అఫ్ మైనారిటీస్ (సిఈడియం) ద్వారా మైనారిటీలకు ఉచిత కోచింగ్ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విద్యా శాఖ ఈ ఏడాది డిసెంబర్ 10 న టెట్ పరీక్ష నిర్వహిస్తుందన్నారు.టెట్ పరీక్షలకు నవంబర్ మొదటి వారం చివరి నుండి మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.టెట్ పరీక్ష కోసం కోచింగ్ ను ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ ద్వారా అందిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని మైనారిటీ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.పూర్తి వివరాల కోసం సిఈడియం వెబ్ సైట్ %ఒఒఒ.ఖజూాఎవసఎఎఒు.శీతీస్త్ర% ద్వారా టెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే మైనారిటీ యువత తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మరింత సమాచారం కోసం సిఈడియం కార్యాలయం, భవానీపురం, విజయవాడ - 5200012 కు లేదా:ఫోన్ నంబర్లు.0866-2970567.7386789966 కు సంప్రదించవచ్చని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని గోకవరం గ్రామంలో భక్త కన్నప్ప గురుకుల ఆవాస నందు భారతరత్న ఉక్కుమనిషి తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆవాస సహాయ కార్యదర్శి బి రామకృష్ణారెడ్డి ఆవాస ప్రముఖ్ శ్రీ యం రామకృష?,జి వెంకటరమణ,ఆవాస విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి గా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు జాతీయ సమైక్యత కోసం చూపిన ధైర్యసాహసాలు అమోఘమైన అటువంటి. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశంలో అంతరాగేమైన అయినటువంటి హైదరాబాద్, జునాగఢ్ లాంటి 536 సంస్థానాలను మన దేశంలో విలీనం చేయడం జరిగింది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. స్వాతంత్రానంతరం కేంద్ర మంత్రి మండలి హోం శాఖ మంత్రి గాను ఉప ప్రధానమంత్రి గాను బాధ్యతలను నిర్వహించాడు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు. ఆయన కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్నా అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించాడు. భారత రాజ్యాంగ రచనకు ఏర్పడినటువంటి భారత రాజ్యాంగ సభ లో సీనియర్ సభ్యులుగా వల్లభాయ్ పటేల్ మంచి సహకారాన్ని అందించాడు, కావున మనమంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి సమాజ హితం కోసం కృషి చేయాలని అన్నారు. విద్యార్థులందరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు,

# ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం




**కొత్తపల్లె - నంది పత్రిక :** మండల కేంద్రంలో ఏఐటీయుసీ 106 ఆవిరావే దినోత్సవం సందరరేగా కొత్తపల్లి మండల కార్యదర్శి కేత్ం. వెంకట శివుడు యాదవ్ జండావిష్కరణ చేసి ఘనంగా ఆవిరావే దినోత్సవాన్ని జరుపుకున్నారు.. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో ఏఐటీయూసీ స్వాతంత్ర సమరయోధుల సూార్తితో బ్రిటిష్ వాదులను ఈ దేశాన్ని నుండి తరిమికొట్టేందుకు ఆవిరవేంచడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు దేశంలో కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై తిరగబడుతూ అనేక కార్మిక చట్టాలకు రూపకల్పన చేసిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా మారుస్తూ కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడన్నారు.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని వారి విమర్శించారు ఇలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ఏఐటియుసి ఉద్యమసూార్తితో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మొక్షేశ్వరుడు బీమలింగం, స్వాములు,సురేష్ లింగామయ్య, తదితరులు పాల్గొన్నారు..

# చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే: ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత



**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 31 నంది పత్రిక** సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులు ఎస్ జి ఎఫ్ ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అండర్ 17 బాలికలు రిశ్వ హర్షిని , మధు వర్షిని గతంలో రిశ్వహర్షిని మంగళగిరిలో రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో ఛాంపియన్షిప్ గా మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన సౌజన్ జోన్ ( కడప కర్నూలు అనంతపురం, చిత్తూరు నెల్లూరు ) పోటీలలో పాల్గొన్నారు. అండర్ 14 బాలురు హేమంత్ నాయక్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే సౌజన్ పోటీలకు నవంబరు 1 తేదీ నుండి 6 తేదీ వరకు కడపలో జరిగే పోటీలలో పాల్గొంటాడు , భద్ర ( ప్రాపబిల్స్ ) రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మన ఆళ్లగడ్డ నుండి మొట్టమొదటిసారిగా అమ్మాయిలు క్రికెట్ సెలెక్ట్ కావడం ఎంతో గర్వించ దగ్గ విషయమని రిశ్వ హర్షిని , మధు వర్షిని ఇద్దరూ కూడా అక్క చెల్లెలు అని వారిని ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులు నాగేశ్వరరావు కళ్యాణి దేవి మనం ఎంతో అభినందించాలి అని డాక్టర్ సుజాత అన్నారు క్రీడలు శారీరక దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కావున ప్రతి ఒక్క తల్లితండ్రులు వారి పిల్లలకు విద్యతో పాటు క్రీడలను కూడా అలవాటు చేయాలని అన్నారు క్రీడల్లో పాల్గొనడం వలన విద్యా ఉద్యోగ అవకాశాలలో రాష్ట్ర ప్రభుత్వం 3% రిజర్వేషన్లు కూడా కల్పించడం జరిగినదని ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్ ఆర్ అకాడమీ ముఖ్యంగా క్రీడాకారుల అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని వరి?ంచలేము అని , రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను మరి ఒక్కసారి డాక్టర్ సుజాత ప్రత్యేకంగా అభినందించారు అలాగే క్రీడల అభివృద్ధి ఆర్ఆర్ అకాడమీకి సహాయ సహకారాలను అందిస్తామన్నారు కోచ్ సుబ్బరాయుడును క్రీడాకారులకు కోసం ఆయన పడుతున్న శ్రమ కృషి అనిర్వచమైనదని కోచ్ సుబ్బారాయుడును ప్రత్యేకంగా డాక్టర్ అభినందించారు.



# కేసి షట్టర్లు మరమ్మత్తులకు నోచుకునే దెన్నడో!



## ఆక్రమణలతో అవస్థలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 31:** కర్నూల్ కడప కాల్వకు సంబంధించి షట్టర్లు మొండికేస్తున్నాయి..మొరాయిస్తున్నాయి. వర్షాకాలంలో నీటి ప్రవాహం అధికమైనప్పుడు కుందూ నదికి నీటిని విడుదల చేసే సమయంలో సెట్టర్లు ఎత్తే సమయంలో అవి మొండికేస్తూ ఉండటంతో కేసి అధికారులు పడుతున్న అవస్థలు వర?నాతీతం. షట్టర్లు ఎత్తే సమయంలో అవి మొండికేస్తూ ఉండటంతో కర్నూల్ కడప కాల్వలో నీటి ప్రవాహం అధికమైపోయి వేలాది ఎకరాలు నీటిమొంపునకు గురై రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు పికప్ అప్ ఆనకట్ట నుండి నంద్యాల కర్నూలు జిల్లాలలో లక్షలాది ఎకరాలకు కర్నూల్ కడప కాల్వ ద్వారా నీటిని ఇక్కడి నుండి విడుదల చేస్తారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన సంత జూటూరు పికప్ ఆనకట్ట నిర్మించి నేటికి 150 సంవత్సరాలు పైబడ్డ మాటే. కవర్ విండ్ ద్వారా కుందునదికి పది షెట్టర్లు, కాలువకు వదిలేందుకు ఎనిమిది షెటర్లు, బీటు కాలువకు రెండు షెటర్లను అప్పట్లోనే నిర్మించడం జరిగింది. నాటినుండి నేటి వరకు ఆనకట్ట వద్ద షెట్టర్లు ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. పాత సెట్టర్ల మార్పు విషయంలో ఉన్నతాధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ షెట్టర్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు దాదాపు రెండు కోట్ల రూపాయల అవసరం ఉంటుందని అంచనా. రెండేళ్ల క్రితం వీటిని మరమ్మతు చేయాలని నంద్యాల కేసి అధికారులు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా నిధులు లేమి కారణంగా ఆ ఫైలు కాస్త వెనక్కు వచ్చినట్లుగా తెలుస్తోంది. వచ్చే ఏడాదైనా సంత జూటూరు వద్ద షెట్టర్లు మరమ్మత్తులకు నోచుకుంటాయని ఆశిద్దాం.

**ఆక్రమణలతో అవస్థలు** కర్నూలు కడప కాల్వతో పాటు, తెలుగు గంగ ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న పంట కాలువలను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేస్తూ ఉండటంతో రైతులు అవస్థలు పడటంతో పాటు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. చిన్నదేవళా పురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగలేటి కాలువ పొడవున కొంతమంది వ్యక్తులు ఐదారు ఎకరాల కాలువను ఆక్రమించుకొని సాగు చేసుకుంటూ ఉన్నారు. ఆక్రమణదారులు కాలువను ఆక్రమించుకోవడం వల్ల కాలువ పూర్తిగా కుచించుకొని పోయింది. ఈ కారణంగా ఈ ప్రాంతాలు తరచూ నీటిమొంపునకు గురి అవుతూ ఉన్నాయి. మొంత తుఫాను కారణంగా రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా మంగళేటి వాగు పొంగిపోయి చిన్నదేవలాపురం, నారాయణపురం గ్రామాల ప్రజలు నీటిముంపునకు గురై ఇబ్బందుల పాలయ్యారు. రెండు గ్రామాలు నీటి ముంపునకు గురి కావడంతో అటు అధికార యంత్రాంగం కూడా గ్రామాలను సందర్శించే విషయంలో తలమునకులవడంతో వారు సైతం ఇబ్బందులు పడ్డారు. నీటిమొంపునకు గురైన బాధితులను పరామర్శించడానికి గ్రామాలకు వచ్చిన శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు, జాయింట్ కలెక్టర్ తో రైతులు ఈ విషయంపై మొరపెట్టుకున్నారు. మంగలేటి వాగు ఆక్రమణకు గురైన విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చిన నేపథ్యంలో తప్పనిసరిగా ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులకు హామీ ఇచ్చారు. మం గలేటి వాగు ఆక్రమణల తొలగింపు విషయంలో అధికార యంత్రాంగం కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక మండల పరిధిలో ఉన్న మద్దిలేరు వాగు కూడా ఏళ్ళ తరబడి నుండి ఆక్రమణలకు గురి అయింది. గతంలో 50 మీటర్ల వెడల్పులో ఉన్న ఈ మద్దిలేటి వాగు ప్రస్తుతం 10 మీటర్ల వెడల్పు కూడా లేదంటే కాలువ ఏ మేరకు ఆక్రమణలకు గురి అయిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తుఫాను ప్రభావ పరిస్థితులు ఏర్పడిన ప్పుడు రామాపురం సింగవరం బండి ఆత్మకూరు పార్నపల్లె ఏ కోడూరు గ్రామాలకు చెందిన రైతుల వరి పొలాలు నీటిమొంపునకు గురై రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మద్దిలేటి వాగు ఆక్రమణలకు గురైన విషయాన్ని రెండు రోజుల క్రితం నీటి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు కూడా రైతులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులు అక్రమంగా వాగులు , కాలువల స్థలాలను ఆక్రమించుకొని సాగు చేస్తూ ఉండటం వల్ల తోటి రైతాంగం నష్టపోతున్నారని ఆక్రమణ దారులు గుర్తించడం లేదు. ప్రభుత్వంతోపాటు, అధికార యంతాంగం సంయుక్తంగా ఆక్రమణ లను తొలగించే విషయంలో చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అధిక వర్షాలతో పొలాల్లోనే కుళ్లి పోయిన ఉల్లి పంట.







## కంది మొక్కజొన్న ఉల్లి పంటలను పరిశీలించిన రైతు బృందం. రైతులకు మొంథా తుఫాన్ తీరని నష్టాన్ని చేకూర్చిందని రైతు బృందం నకు తెలిపిన రైతులు. వర్షాల దెబ్బకు భారీగా నష్ట పోయిన మొక్క జొన్న రైతులు తుఫాన్ ప్రభావంతో రాలి పోయిన కంది పూత.

**బేతంచెర్ల అక్టోబర్ 31 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఎపి రైతుసంఘం బృందం శుక్రవారం పరిశీలించడం జరిగింది. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు ,రైతుసంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి పి.రామమోహన్, సీనియర్ రైతు నాయకులుఎన్.కిష్టన్న,అభ్యుదయరైతు యామసాని మోహన్ రెడ్డి,యువరైతు ఎన్.రాంబాబు బృందంలో ఉన్నారు. వీరు గ్రామాల రైతుల పొలాల దగ్గరకు వెళ్లి వారు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఎడతెరిపి లేని వానాలకు తోడు, మొంథా తుఫాన్ ప్రభావం వల్ల బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల్లో రైతులు సాగుచేసిన కంది,మొక్కజొన్న,ఉల్లి పంటలు అధిక శాతం దెబ్బ తిన్నాయని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు అన్నారు. ముఖ్యంగా అధిక వర్షాలవల్ల లోతట్టు పొలాల్లో వేసిన కంది, మొక్క జొన్న, ఉల్లి, పత్తి, వేరు శనగ పంటలుబాగా దెబ్బతిన్నాయని అన్నారు. పొలాలలో నీరు నిలువ వల్లపంటలు కుళ్లి పోయాయి.అలాగే ఉల్లి పంటకు ధర లేక,రైతులు పొలాల్లోనే వదలి పెట్టారు. ఈ వర్షాలకు కుళ్లిపోయిన ఉల్లిని పొలాల్లోనే రైతులు ఎత్త పాస్తున్నారు.ఉల్లి సాగు రైతులు మరొక పంట వేయుటకు పెట్టుబడి లేక దిక్కులు చూస్తున్నారు.ఈ తుఫాన్ వల్ల పంటలు అధిక శాతం దెబ్బతిన్నాయి. పంటలు సాగు చేసిన రైతులకు అపార నష్టం వాటిల్లింది. కనుక కూటమి ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్ట పరిహారం ఇచ్చి.రైతులను ఆదుకోవాలని రైతు బృందం ప్రభుత్వాన్ని కోరారు. సరైన వసతులు లేక రోడ్ల వెంట,కల్లాలలో ఆరబోసిన మొక్క జొన్నలు తడువకుండా ఉండడానికి, రైతు కుటుంబ సభ్యులు పడరాని పాట్లు పడుతున్నారు, ఇది గమనించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర ఒక క్వింటాలు 2 వేల 4 వందల రూపాయలకు మొక్క జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు నాణ్యమైన టాట్ పాలిన్స్ ను ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమలో ఎగ్గోని నాగయ్య,ఎగ్గోని ఎల్లయ్య, నాగరాజు, జె.మహమ్మద్ రఫి,ఆకుల రామేశ్వరప్ప, మల్లిఖార్జునప్ప, నీలికంటి సుబ్బరాయుడు,వెంకట లక్ష్మమ్మ,పుష్పావతి,ఇమామ్ ఖాసీం, జె.అబ్దుల్ షుకూర్, కోటికంటి మాధవ స్వామి, రంగ స్వామి, గోనెల మల్లేష్, నాగన్న, బి.మధు సూదన్ మరియు ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం, ఆర్.కొత్తపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# తుఫాన్ అనంతరం పంట నష్టం తగ్గింపుపై జేడీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు



**పంట రక్షణకు రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదేశించిన మంత్రి**

**పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించిన మంత్రి**

**రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి,చీఫ్ బ్యూరో అక్టోబర్ 31 నంది పత్రిక మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాయింట్ డైరెక్టర్లతో టెలికానారేన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. గురువారం క్రిషా? జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు అని రైతులు నాతో చెప్పుకున్నారని, వ్యవసాయశాఖ మరియు సివిల్ సప్లయి డిపార్ట్మెంట్ వాళ్లతో మాట్లాడటం జరిగింది. వారకి పూర్తి సూచనలు (ఇన్ స్ట్రక్షన్స్) ఇవ్వడం జరిగింది. గతంలో ఎస్ డి ఆర్ ఎఫ్ రిలీఫ్ కింద పరిహారం తీసుకున్న వారు అందరికీ ఈ ఇబ్బంది వచ్చింది. కావున ఈ సారి ఆ ఇబ్బంది రాకుండా ఇరు శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు. వరి పంటకు నష్టాన్ని తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి మొంథా తుఫాను కారణంగా కృషా?, గోదావరి, డెల్టా జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక వరి చేలు పడిపోయి నీట మునిగిన నేపథ్యంలో, నష్టం తీవ్రత తగ్గించేందుకు రైతులు అత్యవసరంగా కొన్ని కీలక చర్యలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకోనాజోల్ లేదా 200 మి.లీ ప్రోపికోనాజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. పరిస్థితులు అనుకూలిస్తే పడిపోయిన చేలను పైకి లేపి కట్టుకోవాలి. అలాగే నిలబడి ఉన్నా, పడిపోయినా గింజలు రంగు మారకుండా, మాగుడు మరియు మానిపండు తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ఎకరాకు 200 మి.లీ ప్రోపికోనాజోల్ తప్పనిసరిగా పిచికారీ చేయాలి. పాలు పోసుకునే దశలో ఉన్న పంటలకు కూడా ఇదే విధంగా నీటిని కాలువల ద్వారా తొలగించి చేలను పైకి లేపడం కీలకం. గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో చేలు నీట మునిగితే వెంటనే నీటిని బయటకు పంపాలి. కోత దశలో కంకిలో మొలకలు కనిపిస్తే, నీరు బయటకు తీసిన తర్వాత 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రా ఉప్పు) పిచికారీ చేయడం ద్వారా మొలక పడటం, రంగు మారడాన్ని తగ్గించవచ్చు. గింజ గట్టిపడే దశలో కూడా చేలను పైకిలేపి కట్టుకోవడం, నీటిని వేగంగా తొలగించడం తప్పనిసరి. ఇప్పటికే కోసి కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు బరకాలు కప్పాలి. రెండు మూడు రోజులు ఎండబెట్టే అవకాశం లేకపోతే, కుప్పల్లో మొలక రాకుండా, రంగు మారకుండా ప్రతి క్వింటాకు 1 కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలపడం ద్వారా రక్షణ పొందవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 నంది పత్రిక భారతరత్న ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందరరేగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని బాలాజీ నగర్ లో విశ్వశాంతి హై స్కూల్ లో ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో సూర్తిగా నిలిచి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందరరేగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం దేశపు తొలి ఉప ప్రధానిగా హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి 550 కన్నా ఎక్కువగా ఉన్న రాజరికపు స్వదేశీ సంస్థానాలను చెక్కుచెదరని సంకల్పంతో దౌత్య నీతితో దీర దృష్టితో ఉక్కు సంకల్పంతో విలీనం చేసిన సమైక్య భారత అవని ఆవిష్కరించిన ఐక్యత మూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ వారి ధైర్య సాహసాలు నాయకత్వ లక్షణాలు అంకితభావం క్రమశిక్షణ దేశభక్తి నిలువెత్తు రూపం సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత సమగ్రతే గొప్పదని చాటి చెప్పిన వారి అసంచల దేశభక్తి విద్యార్థులకు యువతకు దేశ ప్రజలకు సూర్తిదాయకం వారు స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో కలిసి చేసిన ఉద్యమాలు మరియు స్వాతంత్ర్య సూర్తిని నింపిన మహా నేత ఉప ప్రధానిగా కేవలం రెండున్నర సంవత్సరాలలో సమర్థ పాలకులుగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం గా రాష్ట్రీయ ఏకతా దివాసుగా జరుపుకుంటూ భారతీయులలో యువకులలో ఐక్యత భావాన్ని దేశభక్తిని సూర్తిగా పొందేందుకు కార్యక్రమాలు చేస్తున్నారు

## వ్యవసాయ, ఉద్యానవన పంటలు నష్టం అంచనాలను వేగవంతం చెయ్యాలి

**జరిగిన ప్రతి నష్టాన్ని పారదర్శంగా అంచనాలను రూపొందించి ఈ రోజు సాయంత్రానికి పూర్తిస్థాయిలో నివేదికలు అందించాలి**

**నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వ పరంగా సాయం అందిస్తాము, ఏ ఒక్కరైతు ఆందోళన చెందవద్దు**

**తుఫాన్ కారణంగా ఉంగుటూరు మండలంలో దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



ఏలూరు/ఉంగుటూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 31: నంది పత్రిక ఉంగుటూరు మండలం ఉంగుటూరు నాచుగుంట, మరియు నాచుగుంట బ్రిడ్జి నుండి కాగుపాడు వరకు, మరియు నారాయణపురం లో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, నారాయణపురంలో ఇటీవల మరమ్మత్తులు చేసిన వంతెనను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని రైతులకు భరోసానిచ్చారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలు వివరాలు పూర్తి స్థాయిలో అంచనా వేసే కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల, గ్రామ స్థాయి సిబ్బందితో పరస్పర సమన్వయంతో నష్టం అంచనాలు రూపొందించడం నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమతం చేయడంతో ప్రజలంతా సహకరించారని ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు కృషి చేశామన్నారు. కొంతమేర ఆస్తి నష్టం, పెద్ద మొత్తంలో వరి, ఉద్యానవన పంటలు పంట నష్టం జరిగిందన్నారు. రైతులు శ్రమించి పండించిన వరి పొట్ట దశలోనే నేలకు ఒరిగిపోవడం చాలా నష్టాన్ని మిగిల్చిందని ఇది చాలా బాధాకరం అన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలు జిల్లా యంత్రాంగం సూచనలు పాటిస్తూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. నేలకొరిగిన వరి, ఉద్యానవన పంటలు ఎన్యూమరేషన్ కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని, పూర్తి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉంగుటూరు ఏమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా సహాయ కార్యక్రమాలు, ముందస్తు జాగ్రత్తలు మాకు ఎంతో సూర్తిని కలిగి నియోజక వర్గంలో ప్రతిరోజు 18 గంటలు పైగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలకు, రైతులకు ధైర్యాన్ని నింపామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ముందస్తు జాగ్రత్తలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వలన సురక్షితంగా తుఫాను నుండి బయటపడ్డామని అన్నారు. రైతులు దేశానికి వెన్నుముక అని ఏ విధమైన ఆందోళన చెందవద్దని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టాలు జాబితా అందగానే పూర్తి అధ్యయనం చేసి రైతులు మనోభావాలను గౌరవిస్తూ మేలు చేసేలా ఒకమంచి నిర?యం తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏయంసి చైర్మన్ యస్.జ్యోతి అయ్యప్ప, బిజెపి నియోజకవర్గ కన్వీనరు శరణాల మాలతీరాణి, ఏడిఏ పి.ఉషారాజు కుమారి, తహశీల్దారు వై.పూర?చంద్ర ప్రసాదు, యంపిడివో డి.రాజ్ మనోజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి యన్.ప్రవీణ్, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ, సచివాలయ ఉద్యోగులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు...



**జాతీయ ఏక్తా దివస్ వేడుకలు సుమారు 250 మంది విధ్యార్థిని విద్యార్థులతో మరియు పోలీసు అధికారులు, సిబ్బందితో ఐక్యతా పరుగు నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు...**

**దేశ సమగ్రత, ఐక్యతకు కృషి చేసిన పటేల్ జీవితాన్ని యువత సూర్తిగా తీసుకోవాలి....**

**జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్.**



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, నంది పత్రిక:- నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంధరరేగా ఎస్పీ ఆయన చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సంధర్బంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ నంద్యాల జిల్లా పోలీసులు నంద్యాల పట్టణ కేంద్రంలోని ఎస్పిజీ గ్రౌండ్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందరరేగా సుమారు 250 మంది విధ్యార్థిని విద్యార్థులతో మరియు పోలీసు అధికారులు, సిబ్బందితో ఐక్యతా పరుగు నంద్యాల పోలీసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు మరియు పోలీస్ అధికారులతో జాతీయ సమైక్యత పరుగు సందరరేగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందరరేగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న జాతీయ ఐక్యతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకుంటారన్నారు. సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయం బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్లాక... దేశ రక్షణ, సమగ్రత కోసం, భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయన చేసిన కృషి గురించి అవగాహన కల్పించడమే ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం ఐక్యత పరుగును జెండా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ ఐక్యత పరుగు ఎస్ పి జీ గ్రౌండ్ నుండి వై జంక్షన్, మున్సిపల్ ఆఫీసు, పద్మావతినగర్, టెక్కేమీదుగా మార్కెట్ యార్డ్ వరకు కొనసాగింది. ఈ యూనిటి రన్ లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు మార్కెట్ యార్డ్ నందు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఏ ఆర్ డి ఎస్పీ శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్లు కంబగిరి రాముడు, ఈశ్వరయ్య, అస్రర్ భాష , ఆర్ ఐ లు మంజునాథ్ ,సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్లు ఔత్సాహికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ కేసుల ఆదారంగా సమీక్ష సమావేశం ఏర్పాటు



**రోడ్డుప్రమాదాలు, సైబర్ క్రైమ్ మొదలగు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలి....**

**శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయండి...**


**జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్.**



నంద్యాల క్రైం , అక్టోబర్ 31, నంది పత్రిక:- నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగిందన్నారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించాలని చూసించారు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ?ంగా ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యూ ఐ కేసులు, పి టి కేసులు , మర్డర్ , సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డెత్ బాడీ కేసులో క్రిమినల్ ఇంటిలిజెన్స్ సిస్టం అప్లికేషన్ లో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని కేసులలో పురోగతి సాధించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలి ఎన్ డి పి ఎస్ మరియు పోక్సో కేసులలో నిందితులపై నిఘా ఉంచాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. జిల్లా బోర్డర్ మరియు టోల్ గేట్ లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తు గంజాయి,అక్రమమద్యం, పి డి ఎస్ ఇతర నిషేదితమైనవి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎనోర్స్మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, మరియు భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి.నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ తో పాటు ఏఎస్పీ ఎం. జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇంటి పట్టాలు ఇచ్చి కాలనీ ఏర్పాటు చేయాలి.

**రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్**



బద్వేల్, అక్టోబర్ 31 (నంది పత్రిక ): బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వికలాంగులకు నివాస స్థలాలు ఏర్పాటు చేసి వారందరికి కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇండ్ల ఓబులేసు కోరారు. బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వికలాంగుల పోరాట సమితి సమావేశం నిర్వహించి నారు. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్ మాట్లాడుతూ..గతంలో అనేకసార్లు ఇంటి పట్టాలకు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఇంతవరకు పరిష్కరించలేదని అన్నారు . ఎన్టీఆర్ గృహ పథకాల కింద వికలాంగులను చేర్చి వారికి సొంత ఇండ్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో గతంలో వేసిన గుడిసెలను సైతం కాల్చి వేసి అక్కడ నిండి వికలాంగులను తరిమికొట్టి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు ఇస్తామని రెవిన్యూ అధికారులు చెప్పారు కానీ ఇంతవరకు పరిష్కరించలేదు అన్నారు. రెవెన్యూ ఆఫీసర్లకి సంబంధిత ఆర్డిఓ గారికి సమస్యను విన్నవించాం వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఇంతవరకు పరిష్కారం చూపించటం లేదు కనుక ప్రభుత్వం త్వరగా మా వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఒక వికలాంగుల కాలనీని అనుకూలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని ఆయన ఈ సందరరేగా ప్రభుత్వానికి తెలిపారు .ప్రభుత్వం తొందరగా నిర?యం తీసుకోవాలని లేదంటే వికలాంగుల ఐక్య ఉద్యమం తో పోరాడుతామని ఈ సందరరేగా హెచ్చరించారు. ఈ సమావేశంలో వికలాంగుల పోరాట సమితి పట్టణ కమిటీ కార్యదర్శి ముత్యాల రమణయ్య ఉపాధ్యక్షులు ఖాదర్బాషా మరియు సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, సహాయ కార్యదర్శి ప్రసన్నకుమార్ మరియు సభ్యులు కేశవయ్య ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె అక్టోబరు 31నందిపత్రిక బనగానపల్లె మండలం చెర్లొకొత్తురు గ్రామంలో శ్రీ గణపతి ,పార్వతీనంది,సీతారామాంజనేయ,కృషు?డు, నవగ్రహ, ధ్వజస్తంభ,పెద్దమ్మ బొడ్డురాయి ప్రతిష' మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గుండ్ల సింగవరం గ్రామ సర్పంచ్ కాటసాని రమాకాంత్ రెడ్డి వైఎస్సార్ పార్టీ నాయకులు అశ్వర్ధ రెడ్డి మాధవ రెడ్డి,చిన్నపురెడ్డి,గ్రామ పెద్దలు తిరుపాల్ రెడ్డి,రామసుబ్బారెడ్డి, శివరామి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ అధికారి పై చర్యలు తీసుకోవాలి

**ప్రతినెల డీలర్లు డబ్బులు ఇస్తేనే**
**అలాట్మెంట్.. లేకుంటే అంతే**
**ఆదోని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు**
**రాష్ట్ర కురుబ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**

ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 31 నంది న్యూస్ ఆదోని మండలం రెవెన్యూ అధికారి సి ఎస్ డి టి రుద్ర గౌడ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కురుబ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఇంచార్జ్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కురువ చైర్మన్ మాన్వి దేవేంద్ర మాట్లాడుతూ %జూణు% స్థానంలో రుద్ర గౌడ్ అధికారిగా ఉండి రేషన్ డీలర్ బియ్యం సరఫరాలో అవినీతికి పాల్పడుతున్నాడని అలాంటి వ్యక్తిని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత వారంలో రేషన్ డీలర్ విషయమై సి ఎస్ డి టి రుద్ర గౌడ్ నేను స్వయంగా ఫోన్ చేయగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడమే కాకుండా తాను చైర్మన్ అని తెలిసి కూడా నువ్వు ఎవరు అని నిర్లక్ష్య సమాధానం ఇవ్వడమే కాకుండా మీరు ఎవరు నాకెందుకు ఫోన్ చేస్తున్నారన్నారు.నువ్వు ఏమైనా మాపై అధికారివా అంటూ నిర్లక్ష్య ధోర్నితో మాట్లాడడం జరిగిందన్నారు. అదేవిధంగా డీలర్లతో మీరు ప్రతి నెల ఎందుకు డబ్బులు అడుగుతున్నారని నేను ప్రశ్నిస్తే నీకెందుకు నీవేమైనా మా పై అధికారి అని దాటివేశారు. ముఖ్యంగా చాలామంది రేషన్ డీలర్లు నా వద్దకు వచ్చి ప్రతి నెల మేము సిఎస్డిటి కు డబ్బులు ఇస్తే తప్ప మాకు సరైన సమయంలో రేషన్ కోటా అందడం లేదని డీలర్లు నా దగ్గర వాపోయారన్నారు.ఈ విషయాన్ని నేను రెవెన్యూ అధికారి రుద్ర గౌడ్ దగ్గర ప్రస్తావిస్తే మీరు ఎవరు నన్ను అడగడానికి అని నిర్లక్ష్యంతో వివరించడమే కాకుండా నువ్వు నా పై అధికారివా వీలైతే నన్ను ట్రాన్స్ఫార్ చెయ్యి అంతేగాని నాపై పెత్తనం చలాయించడం ఏంటని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు.కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉండి అధికారిగా బాధ్యతగా పనిచేయాలి తప్పా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మరియు బాధ్యతగా వ్యవహరించకపోతే మా ముఖ్యమంత్రి ఎవరు సహించబోరని ఆయన అన్నారు.ఈ



విషయాన్ని నేను జిల్లా కలెక్టర్ కు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ మరియు సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తానన్నారు.మండలంలో ప్రతినెల డీలర్లతో డబ్బులు తీసుకుని సరైన సమయానికి బియ్యాన్ని అందించే అవినీతి అధికారిని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ ను కోరానన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.... కెజిఆర్ కళాశాలల కరస్పాండెంట్



బనగానపల్లె అక్టోబరు 31 నందిపత్రిక ఆపదలో ఉన్నవారి ప్రాణాలు నిలిపెందుకు రక్తదానం చేయాలని కేజీర్ కళాశాలల కరెస్పాండెంట్ రామచంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం బనగానపల్లె కేజిఆర్ విద్యా సంస్థల సహకారం తో ఫ్రెండ్స్ ఫర్ సేవా మరియు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మరియు గర్భిణీ మహిళల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని కేజీఆర్ కళాశాల అధినేత రామచంద్రారెడ్డి,నంద్యాల బ్లడ్ సెంటర్ మేనేజర్ బ్లడ్ అచ్చు,ముల నాగేశ్వర్ రెడ్డి, (లాయర్ బాబు) ఫ్రెండ్స్ ఫర్ సేవా ఫౌండర్ రాగురు ఫణింద్ర,చైర్మన్ విషు? గాయత్రి లు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకుంటుడటం తో పాటు ఫ్రెండ్స్ ఫర్ సేవా మరియు స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ఎంత అమోఘం అని యువకులు సమాజంలో చెడు అలవాట్లకు దూరమై ఇటువంటి మంచి కార్య క్రమాలకు చేయూతనిస్తూ ప్రోత్సహిస్తూ,ఇలాంటి కార్యక్రమాలలో ముందు ఉండి, ప్రోత్సాహించాలని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఒకరిని చూసి ఇంకొకరు కార్య క్రమాలు చేయాలని ఆసక్తి వస్తుందని చెప్పారు.రక్తదాన కార్యక్రమంలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ సేవా బ్లడ్ డైరెక్టర్ బాబుజి నాయక్,సభ్యులు కిషోర్,బ్లడ్ అచ్చు,ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, ఉదయ్,మణి,మౌలా,హరీష్,కేజీఆర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు రూ. 3,50,000 చందా



బనగానపల్లె అక్టోబరు 31నందిపత్రిక నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు శుక్రవారం బెంగుళూరు వాస్తవ్యులు కె యస్. రమేష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివ ృద్ధి కొరకు 3,50,000/- రూ చందాను దేవస్థాన అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

# కుందూ నది( సుద్ద) గ్రావెల్తో జాతీయ రహదారి 167 బైపాస్ రోడ్డు




**భూమి లోపలి నుండి వచ్చే**
**తేమకు మట్టి ముద్దగా**
**మారుతున్న కుందూ గ్రావెల్**

బనగానపల్లె అక్టోబర్ 31 నంది పత్రిక కడప నంద్యాల జిల్లా వాసులకు హైదరాబాద్ వెళ్లేందుకు హైద్రాబాద్ వాసులు తిరుపతి వెళ్లేందుకు సుమారు 70 కిలోమీటర్ల దూరం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 167 జాతీయ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించింది. ఈ నిర్మాణ పనులు ప్యాకేజీ లుగా జరుగుచున్నాయి. 1,2,3 ప్యాకేజీ లు పూర్తికా వచ్చాయి.అందులో 400 కోట్ల రూపాయలతో 5 వ ప్యాకేజీ జమ్మలమడుగు నుండి నంద్యాల రైతు నగరం వరకు బైపాస్ రోడ్డు ను వేసేందుకు ఈపీసీ విధానంలో టెండర్లు ఆహ్వానించారు. రోడ్డు పనులకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ 5 నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు నంద్యాల జిల్లాలో నొస్సం నుండి నంద్యాల రైతు నగరం వరకు సుమారు 62 కిలోమీటర్లు 400 కోట్లతో పనులు దక్కించున్న కాంట్రాక్టర్ రోడ్డు పనులు గత నాలుగు నెలల క్రితం మొదలు పెట్టి చురుకుగా పనులు కొనసాగిస్తున్నారు. ముందుగా రోడ్డు బేస్మెంట్ స్థాయి లెవెల్ లో గట్టిగా ఉండే కంకర స్థాయి రాళ్ళను వాడాల్సి ఉంది. అయితే వీరికి అందుబాటులో కోవెలకుంట్ల కుందూ నది కట్ట పై నిరుపయోగంగా ఉన్నకుందూ నది సుద్ద మట్టిని ఈ బేస్మెంట్ సాయి లెవెల్ కు టిప్పర్ల ద్వారా తరలించి వాడుతూ చదును చేస్తున్నారు. ఈ సుద్దమట్టి ని బేస్మెంట్కు వేయడం వల్ల భూమి కింది నుండి వచ్చే తేమకు కు తట్టుకోలేక జిగట మట్టిలా మారుతున్నది. ఈ బైపాస్ రోడ్డు పూర్తి అయితే ఈ రోడ్డుపై చెన్నై వైపు వెళ్లడానికి సిమెంటు లారీలతోపాటు అత్యంత భారీ వాహనాలు ప్రయాణించే అవకాశం ఉంది. అయితే ఈ బేస్మెంట్ స్థాయిలోనే ఈ మట్టిని వాడడం వల్ల ఎంత కాలం ఈ రోడ్డు ఉంటుందోనని పలువురు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు

**కుందు మట్టిని శాంపిల్ సేకరించి టెస్టింగ్ చేయించాం..** **ఈ ఈ రవీంద్ర** బైపాస్ రోడ్డుకు కుందూ నది మట్టి వాడకం పై బైపాస్ రోడ్డు ఈ ఈ రవీంద్ర ని వివరణ కోరగా కాంట్రాక్టర్ రోడ్డుకు కుందూ నది మట్టిని వాడే ముందు ఈ మట్టిని శాంపిల్స్ తీసుకుని టెస్టింగ్ చేయించామని ఆ రిపోర్టు ఆధారంగానే సుద్ద మట్టిని వాడుతున్నారని బైపాస్ రోడ్డు కార్యనిర్వహక ఇంజనీర్ రవీంద్ర వివరణ ఇచ్చారు.కోట్లాది రూపాయల ప్రజా ధనం తో వేస్తున్న జాతీయ రహదారులు నాణ్యతా ప్రమాణాలు కలిగి పది కాలాలు ప్రజలకు ఉపయేగపడాలని ప్రజలు వాంచిస్తున్నారు.



## న్యాయవాదుల రక్షణ చట్టం సాధనే మా ద్యేయం డోన్ న్యాయవాదులు




డోన్, అక్టోబర్ 31: న్యాయవాదుల రక్షణ చట్టం సాధన కోసం నవంబర్ 1వ తేదీన డోన్ కోర్టు నుండి పాదయాత్ర ప్రారంభం కానుంది. ఈ సందర్బంగా డోన్ న్యాయవాదులు శ్రీ లక్ష్మీ శెట్టి క ృష? ప్రసాద్, శ్రీ కే. ఈశ్వరయ్య సంయుక్తంగా మాట్లాడుతూ "ఈ పాదయాత్ర మన న్యాయవాదుల ఐక్యతకు, హక్కుల సాధనకు చారిత్రాత్మక ఘట్టం కానుంది" అని పేర్కొన్నారు. ప్రతి న్యాయవాది ఉత్సాహంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ పాదయాత్ర ద్వారా న్యాయవాదుల రక్షణ చట్టం అవసరాన్ని సమాజానికి తెలియజేయడం, ప్రభుత్వాన్ని ఆ చట్టం ఆమోదానికి ప్రేరేపించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# టీడీపీ ఆఫీస్ కు సిగ్నల్ ఇవ్వని కౌన్సిల్ సమావేశం..



**పార్టీ కార్యాలయాల చుట్టే కౌన్సిల్...**
**టీడీపి వైసీపీ సభ్యుల మధ్య వాగ్వివాదం...**
**టీడీపీ ఆఫీస్ కు భూమి బాదలాయింపు అంశం రద్దు..**
**టీడీపీ సభ్యులు వాకౌట్...**
**సంఖ్య బలం ఉందని చైర్మన్ ఏకపక్షంగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని టీడీపీ సభ్యులు ఆరోపణలు.**

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 31, (నంది పత్రిక):- టీడీపీ ఆఫీస్ కు భూమి బాదలాయింపు అంశం ను మెజార్టీ కౌన్సిల్ సభ్యులు వ్యతిరేకించడంతో మున్సిపల్ చైరార్సన్ షేక్ మాబున్నిసా రద్దు చేశారు.శుక్రవారం మున్సిపల్ చైరార్సన్ మాబున్నిసా అధ్యక్షతన జరిగిన నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మరోరి పార్టీ కార్యాలయల చుట్టే తిరిగింది. గతంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టీడీపీ ఆఫీస్ నిర్మాణానికి స్థలం బాదలాయింపు చేయిటకు కౌన్సిల్ ఆమోదం కోసం ఉంచగా అప్పట్లో ఆమోదం పొందలేదు. అదే అజెండాను మళ్ళీ ఈ కౌన్సిల్ సమావేశంలో ఆమోదంకు ఉంచగా వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు గందరగోళం లేపారు. వైసీపీ కార్యాలయం కు సంబందించిన ఖాళీ స్థలంకు రాయల్టీ వేయలేదని ఎందుకు వేయలేదో చెప్పాలని, మున్సిపల్ కమిషనర్ ను అడిగారు. అందుకు టీడీపీ కౌన్సిలర్లు లేచి అభ్యంతరం తెలుపుతూ టీడీపీ కార్యాలయం కు కౌన్సిల్ లో ఆమోదం తెలుపలని కోరగా వైసీపీ కార్యాలయం పరిస్థితి ఏ దశలో ఉందో తేలంది టీడీపీ ఆఫీస్ కు ఆమోదం తెలుపకూడదని పట్టు బట్టడంతో చివరకు అంశాన్ని చైర్మన్ ఏకంగా రద్దు చేస్తూ ప్రకటించడంతో సమావేశాన్ని టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు.మిగిలిన 30 అంశాలకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం లభించింది. అందులో ప్రధానంగా కుందూ బ్రిడ్జి నుండి నందమూరి నగర్ క్రాస్ రోడ్డు వరకు ఉన్న రోడ్డు నంద్యాల పట్టణం నుండి ఎస్ ఆర్ బీసీ కాలనీ, నందమూరి నగర్, వై ఎస్ ఆర్ నగర్, టిడ్కో హౌసింగ్ కాలనీ లకు అనుసంధానించే బిటీ రోడ్డు వేయుట ఆమోదం లభించింది. కొన్ని అనివార్య కారణాల వలన ఆగిపోయిన సివిల్ పనులకు మళ్ళీ రీ టెండర్ పిలుచుటకు, సాధారణ నిధులనుండి పలు అభివ ృద్ధి పనులు చేపట్టుటకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోద ముద్ర వేశారు. నంద్యాల పట్టణంలోని పలు షాపింగ్ కాంప్లెక్స్ ల్లోని షాప్ లు కు ప్రస్తుతం ఉన్న నెల వారి అద్దె 33.33 శాతం పెంచి మూడేళ్ల కాలమును పొడగించేందుకు కౌన్సిల్ లో పెట్టగా కమీషనర్ దానికి అభ్యంతరం తెలిపారు. అదే శాతం కొనసాగితే మున్సిపాలిటీ ఆదాయనికి నష్టం వచ్చే అవకాశం ఉంటుందని, ఒక్కవేల కౌన్సిల్ తీర్మానం చేసిన దాన్ని పరిశీలించి పర్సెంటెజీ పెంచుకునే అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం కు రాస్తానని చెప్పడంతో కొంత గందరగోళం ఏర్పడింది.

**టీడీపీ సభ్యులు వాకౌట్...** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణంకు భూమి బాదలయింపు కోసం అజెండాలో పెట్టిన అంశాన్ని ఎలాంటి చర్చ లేకుండా మెజార్టీ పేరుతో రద్దు చేయడాన్ని టీడీపీ కౌన్సిలర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. సంఖ్యబలం ఉందని మున్సిపల్ చైర్మన్ ఆ అంశాన్ని రద్దు చేయడం సరైంది కాదని టీడీపీ ఫ్లోర్ లీడర్ మాబువలి,సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్, జైనబీ దూదేకుల, లక్మిదేవిలు సమావేశం ను వాకౌట్ చేశారు. సంఖ్య బలం ఉందని చైర్మన్ ఏకపక్షంగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని టీడీపీ సభ్యులు ఆరోపించారు.



## కస్తూరిబా పారశాల విద్యార్థిణిలకు బెడ్ షీట్లు పంపిణీ.




బేతంచెర్ల అక్టోబర్ 31 ( నంది పత్రిక ). బేతంచర్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినీ లకు డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సొంత నిధులతో,బెడ్షీట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ మాజీ ఎమ్మెల్యే గౌరవనీయలు కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సుజాతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను వివరించి, బాలికల విద్య ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని,విద్యార్థినీలకు సూచించారు.బాలికల విద్యాభివ ృద్ధి దేశ మూలస్థంభం. ప్రతి బాలిక చదువులో ముందుకు సాగి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి". అని సుజాతమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, బేతంచెర్ల పట్టణ టిడిపి కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ, టిడిపి నాయకులు భీమేశ్వర రెడ్డితదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రం మరియు గ్రామంలో పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన డీఎల్ డి ఓ శివారెడ్డి.



రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 31 (నంది పత్రిక): రుద్రవరం లోని ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని నంద్యాలడివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (మరియు డిస్టిక్ ఇన్చార్జి గ్రామ సచివాలయము వార్డు సచివాలయం ఆఫీసర్) శివారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం మేజర్ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు సేకరిస్తున్నచెత్త సేకరణ తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఆయన వెంట ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# రోడ్డు ప్రమాదలపై న్యాయవాదుల అవగాహన ర్యాలీ




బనగానపల్లె అక్టోబరు 31నందిపత్రిక బనగానపల్లె మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జడ్జి యెస్ ప్రతిమ అదేశాలమేరకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శుక్రవారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కర్నూలు వద్ద ప్రవేటు ట్రావెల్స్ అగ్నిప్రమాదానికి గురై 19 మంది ప్రయాణికుల మ ృత్యువాత పడిన నేపథ్యంలో భవిష్యత్ లో అలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై న్యాయవాదులు,కక్షి దారులు, కోర్టు సిబ్బంది స్థానిక కోర్ట్ నుంచి పెట్రోల్ బంక్ కూడలి వరకు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, సురక్షితమైన డ్రైవింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని మహిళా న్యాయవాది శ్రీమతి తులసీశ్వరమ్మ అన్నారు. వాహనాల్లో వెళ్లేప్పుడు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం,వేగ పరిమితిని పాటించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయలక్ష్మి, లీగల్ సెల్ కమిటీ స్టాఫ్ ఉమామహేశ్వరీ, రేణుక మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు మహిళ న్యావాది తులసీశ్వరమ్మ, నరసింహా రెడ్డి అల్లావుద్దీన్ , ముజహర్ హుస్సేన్, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాసమూర్తి, అజాం హుసేన్ , యు.రాజశేఖర్, అఖిల్ , దౌలత్ ఖాన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించండి..

### జిల్లా జడ్జి అమ్మన్న రాజా




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31నంది పత్రిక** రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా జడ్జి అమ్మన్న రాజా పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. ప్రజలకు డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులపై, ట్రాఫిక్ నిబంధనలపై న్యాయశాఖ, పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా, సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జె ఎఫ్ సి ఎం భాస్కర్, డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు డ్రగ్స్ పై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్, పొగాకు, గుట్కా వంటి వ్యసనాలకు యువత బానిస కారాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు మురళీధర్ రెడ్డి, యుగంధర్, దస్తగిరి బాబు ఎస్సైలు పోలీస్ సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, ఏపీపీ శివప్రసాద్, సీనియర్ న్యాయవాదులు, పి సూర్యనారాయణ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,రమణయ్య,, రమాదేవి, నీలకంఠేశ్వరం, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**-మూడున్నర తులాల బంగారు గొలుసు, రెండు బైకులు స్వాధీనం..**

**పొలం పనులకు వెళ్లే మహిళలు,వాకర్స్ అప్రమత్తంగావుండాలి. - సిఐ డి. శ్రీనివాసులు**




**పోరుమామిళ్ల,అక్టోబర్ 31(నంది పత్రిక):** కలసపాడు మండలంలోని సిద్ధమూర్తి పల్లె ఆంజనేయస్వామి గుడివద్ద ఒక మహిళ వ్యవసాయ పనులు పూర్తిచేసుకొని గడ్డిమోపు ఎత్తుకొని ఇంటికి పోతుండగా ఒక ఆగంతకుడు ఆమెకు కత్తి చూపించి బెదిరించి మెడలో వున్న ముడున్నర తులాల బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయిన విషయం తెలిసిందే. దీని మీద కలసపాడు పోలీసులు కేసు నమోదుచేయడం జరిగింది. దీనికి సంభందంచి చైన్ స్నాచర్ ను పోరుమామిళ్ల మలకత్తువ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, నీటి ముక్కల గ్రామానికి చెందిన దక్షిణాన ఏడుకొండలు అని, ఇతను ప్రకాశం జిల్లాల్లో నాలుగు కేసుల్లో జైలుకు పోయి రావడం జరిగిందని, పాత నేరస్తుడని సిఐ తెలిపారు. ఏడుకొండలుపై మైదుకూరులో రెండు కేసులు, కలసపాడులో ఒక కేసు, పోరుమామిళ్ల లో ఒక కేసు ఉన్నట్లు సిఐ శ్రీనివాసులు విలేఖరుల సమావేశంలో చెప్పడం జరిగింది. చైన్ స్నాచింగ్ లతో బాటు బైకు దొంగతనాలు కూడా చేసేవాడు. ప్రస్తుతం పోరుమామిళ్ల పట్టణంలో సన అనే ట్రాన్స్ జండర్ తో సహజీవనం చేస్తున్నాడని పోలీసుల విచారణలో వెళ్ళడైంది. ఇతని వద్దనుంచి మూడున్నర తులాల బంగారు గొలుసుతో బాటు, సెల్ ఫోన్, దొంగలించిన రెండు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. ఇతనిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. పొలాల్లో పనులకు వెళ్లే మహిళలు, వాకింగ్ కు వెళ్ళేవాళ్ళు అప్రమత్తంగా వుండాలని, ఎవరి మీదయినా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, కలసపాడు ఎస్ఐ తిమోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ



**పోరుమామిళ్ల అక్టోబర్ 31 (నంది పత్రిక):** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలో 31-10-2025,శుక్రవారం సాయంత్రం , 6.30 %జూఎ%, పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది, విధి నిర్వహణలో భాగంగా తన ప్రాణా త్యాగం చేసినటువంటి పోలీసు అమరవీరుల గౌరవార్థం పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణంలోని యువత ,ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు, ఎక్స ఆర్మీ సభ్యులు గ్రామ పెద్దలు వ్యాపారస్తులు ,రాజకీయ ప్రముఖులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పోరుమామిళ్ల పట్టణ సీఐ డి శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి, క ృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.

## నాపరాతి గనుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె అక్టోబరు 31నందిపత్రిక** నాపరాతి పరిశ్రమ పై వేలాదిమంది కార్మికులు ఆధారపడ్డారని మీ సమస్యను పరిస్కరించేందుకు క ృషి చేస్తానని రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కొలిమిగుండ్లలోని బెలూమ్ గుహల సమీపంలో నాపరాతి గనుల యజమానులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా నాపరాతి గనుల సమస్యలను గనుల యజమానులు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. నాపరాతి పరిశ్రమ పై రాయల్టీ వసూళ్లు ప్రైవేట్ సంస్థకు అప్పగించడంపై వారు మంత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడుతూ నాపరాతి పరిశ్రమపై పరోక్షంగా, ప్రత్యక్షంగా వేల మంది కార్మికులు ఆధారపడి పనిచేస్తున్న క్రమంలో వారి సమస్యలకు పరిష్కారానికి క ృషి చేస్తానని నాపరాతి పరిశ్రమ సమస్యలను పరిష్కరించి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం.ఈ సమస్య ను గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ద ృష్టికి న తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం తీసుకొస్తాం అని వారి తో అన్నారు.



## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ : వైఎస్ఆర్సిపి యువ నాయకుడు దొర్నిపాటి ఇజాజ్





**శిరివెళ్ల (నంది పత్రిక) :-** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండల కేంద్రంలో యువ నాయకుడు దొర్నిపాటి ఇజాజ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సిరివెళ్ల గ్రామంలోని పలువురు వైయస్ఆర్సీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించినట్లు దొర్నిపాటి ఇజాజ్ తెలిపారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. సిరివెళ్ల గ్రామంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన అనంతరం కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకుడు దొర్నిపాటి ఇజాజ్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపు మేరకు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగుల నుండే కాకుండా ప్రజల నుంచి సైతం సంతకాలు సేకరించినట్లు ఇయాస్ తెలియజేశారు. ఈ సంతకాల సేకరణకు ప్రజలు స్వఛ్ఛందంగా తరలివచ్చి ఈ శిబిరంలో సంతకాలు చేస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేటీకరణ నిర?యాన్ని వెనక్కు తీసుకోవాలని దొర్నిపాటి ఇజాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రముఖులు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ ,సమాజ శ్రేయస్సు కొరకు ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను మరువలేం.....

### నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహణ... జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్.




**నంద్యాల క్రైం , అక్టోబర్ 31, నంది పత్రిక:-** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించేందుకు జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 తేదీన విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకునేందుకు ఈ క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం విధి నిర్వహణలో 166 మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉదయం సమైక్యత పరుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి భారతీయుడు ముందుగా దేశం, దేశ సమగ్రత, సౌభ్రాత ృత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మన దేశంలో విభిన్న సంస్క ృతులు ,జాతులు, కులాలు, మతాలు ఉన్న మనమందరం భారతీయులం అనేది మరిచిపోకూడదు. దేశ రక్షణ, సమగ్రత, కొరకు సువిశాల భారతదేశాన్ని ఏకతాటిపై నడిపిన సర్దార్ వల్లభాయ్ పటేల్ మనందరికీ స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి ఆలోన్స్ , జిల్లా అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్ . యుగంధర్ బాబు , ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు , రిజర్వు ఇన్స్పెక్టర్లు, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, ఎన్ సి సి విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ కార్మికుల హక్కుల కాపాడే ఎర్రజెండా - ఏఐటీయూసీ

### ఘనంగా 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కలసపాడు, అక్టోబర్ 31( నంది పత్రిక):** దేశంలో కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, ఉద్యోగ భద్రత కోసం 106 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అని సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ పేర్కొన్నారు. కలసపాడులో ఏఐటీయూసీ 106వ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ు భారతదేశానికి స్వతంత్రం రాకముందే ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ, నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. స్వాతంత్రం కోసం, కార్మిక చట్టాల కోసం, పని గంటల పరిమితి, కనీస వేతనం, భద్రత, సంక్షేమం కోసం పోరాడిన ఏఐటీయూసీ క ృషి ఫలితంగానే అనేక కార్మిక చట్టాలు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను బలహీనపరుస్తూ, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కేవలం నాలుగు కోడ్‌లను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, కార్మికుల చెమట చుక్కలతో నిర్మించిన పరిశ్రమలను వ్యాపారవేత్తల చేతుల్లోకి అప్పగించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రైవేటీకరణ అంటే వ్యాపారం ప్రజా సంక్షేమం కాదు. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం వంటి సుప్రీంకోర్టు చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని" నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, పేరయ్య, కళావతి, ఆదిలక్ష్మి, మా లక్ష్మమ్మ, దొరబాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్య సారధిగా భారతదేశ చరిత్రలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ స్థానం చిరస్మరణీయం

### - బస్తిపాటి నాగరాజు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు



**కర్నూలు నంది పత్రిక...** జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి ని పురస్కరించుకొని కలెక్టర్ కానారేన్స్ హాల్ లో వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మరియు జిల్లా అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అధికారులతో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మై భారత్ సెంటర్' ఆధ్వర్యంలో నిర్వహించబోయే సర్దార్ 150 యూనిటీ మార్చ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు గారు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పాలన దక్షత, నీతి నిజాయితీ, ద ృఢసంకల్పం, వాస్తవ ద ృక్పధం, భవిష్యత్తు పట్ల దూరద ృష్టి గలవారని, %ళి%ప్రధాన మంత్రి మోడీ గారు పటేల్ సేవల బావి తరాలకు తెలిసే విధంగా పటేల్ గారి జన్మస్థలమైన గుజరాత్లో ప్రపంచంలోనే ఎత్తైన పటేల్ విగ్రహాన్ని జాతీయ సమైక్యతకు చిహ్నంగా "స్టాట్యూ ఆఫ్ యూనిటీ'' పేరుతో నిర్మించారని తెలిపారు. మనమందరం పటేల్ భావాలు, ఆదర్శాలను పాటించి జాతీయ సమైక్యతను పటిష్టపర్చడమే మనం పటేల్ ఇచ్చే నిజమైన జయంతి కానుక అని తెలిపారు . జాతి సమైక్య సారధిగా, నవభారత వారధిగా భారతదేశ చరిత్రలో పటేల్ స్థానం చిరస్మరణీయం అన్నారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పాలనలో ఏకరూపతను, దేశ సమైక్యతను సాధించాలనే సంకల్పంతో అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేశారని . పటేల్ క ృషి ఫలితమే నేటి ఈ అఖిల భారత సర్వీసుల వ్యవస్థని, అందుకే పటేల్‌ను "అఖిల భారత సివిల్ సర్వీసుల పితామహుడు" గా అభివరి?స్తారని తెలిపారు.. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటామని, సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని అత్మ నిర్బర్ స్ఫూర్తిని ప్రతిబింబే విధంగా ఆన్ లైన్ ద్వారా యువత కు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని, అలాగే అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మై భారత్ సెంటర్' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పాదయాత్రలు సర్దార్ 150 యూనిటీ మార్చ్ పేరున నిర్వహిస్తారని తెలిపారు. యువ మోర్చా నాయకులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి సర్దార్ 150 యూనిటీ మార్చ్ (పాదయాత్ర) నవంబరు 25 లోపు పూర్తి అవుతాయని, జాతీయ స్థాయి సర్దార్ 150 యూనిటీ మార్చ్ (పాదయాత్ర) నవంబరు 25 నుండి డిసెంబర్ 6 వ తేదీ వరకు సర్దార్ పటేల్ జన్మస్థలం కర్మసద్ నుంచి ఏక్తా నగర్ (ఐక్యతా విగ్రహం) వరకు 150 కి.మీ పాదయాత్ర నిర్వహించబడుతుందని తెలిపారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ (పాదయాత్ర) ప్రతి నియోజక వర్గంలో కూడా నిర్వహిస్తున్నామని, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో సర్దార్ 150 యూనిటీ మార్చ్ (పాదయాత్ర) లో యువతను భాగస్వామ్యం చేసే లక్ష్యం తో ప్రతి నియోజక వర్గం నుంచి యువకులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, మై భారత్ సెంటర్ జిల్లా యువజన అధికారి రాహుల్ రెడ్డి, సీపీఓ భారతి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించండి

### అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు, నంది పత్రిక...**ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించడంతో, ఆ మేరకు భోజనం అందించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పుడు రుచిలో మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలు సానుకూలంగా స్పందించి, భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది అని తెలిపారు. భోజనం తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికీ సరిపడే విధంగా అందించాలని కలెక్టర్ సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. మధ్యాహ్నం సుమారు 650 టోకెన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, భోజన ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## డివైడర్ను ఢీకొన్న కారు - ఒకరు మృతి మరొకరికి గాయాలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కడప నుంచి ఇద్దరు వ్యక్తులు కర్నూలుకు కారులో వెళ్తుండగా కారు డివైడర్‌ను ఢీకొనడం జరిగింది . కారులో ప్రయాణిస్తున్న రమణారెడ్డి మ ృతి చెందగా ఇంకొక వ్యక్తి వినయ్‌కి గాయాలయ్యాయి. వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి రూరల్ ఎస్సై వరప్రసాద్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



## ఆత్మకూరు టౌన్ సీఐ రాముకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పిలుపు

**రేపు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా సీఐ రాముకు గౌరవ సత్కారం**

**తుఫాను సమయంలో సీఐ రాము అంకితభావం, అప్రమత్తత సేవలు అమోఘం..**



**నంద్యాల/ఆత్మకూరు అక్టోబర్ 31, నంది పత్రిక:–** నంద్యాల జిల్లా ఆత్మకూరు టౌన్ సీఐగా రాము 'మోందా తుఫాన్' సందర్భంగా తన విధుల పట్ల చూపిన అంకితభావం అభినందనీయం. ?రాత్రింబవళ్ళు శ్రమ, తుఫాను మూడు రోజుల పాటు ఏకధాటిగా వర్షాలు కురిపించినప్పటికీ, సీఐ రాము రాత్రనకా పగలనకా కష్టపడి పనిచేశారు. ఇది కేవలం విధి నిర్వహణే కాకుండా, ప్రజల భద్రత పట్ల ఆయనకున్న అధిక బాధ్యతా భావాన్ని సూచిస్తుంది. ముందస్తు అప్రమత్తత, భారీ వర్షాల కారణంగా సిద్దాపురం చెరువు మరియు భవనాసి నది ఉప్పొంగే ప్రమాదం ఉందని గుర్తించి, ఆయన తన పరిధిలోని ప్రజలందరినీ ముందుగానే అప్రమత్తం చేశారు. సరైన సమయంలో ఈ సమాచారం అందించడం వల్ల పెను ప్రమాదాలు తప్పాయి ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రత, వరదనీరు ప్రవహించే ప్రాంతాలలో వాహనదారులను మరియు చుట్టుపక్కల ప్రాంతాల నివాసితులను అప్రమత్తం చేయడంలో, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఇది ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా, వారి ప్రాణాలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా చూడడంలో కీలకమైంది. మానవత్వంతో కూడిన సేవ, వరదల వల్ల అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే ప్రజలకు సహాయం చేయడానికి, సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఆయన నిరంతరం తన బృందంతో పాటు అందుబాటులో ఉండి, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచారు.

**ముఖ్యమంత్రి కార్యాలయం స్పందన** ఇలాంటి విపత్కర పరిస్థితులలో సీఐ రాము చూపిన నిస్వార్థ సేవ, తక్షణ స్పందన మరియు సమర్థవంతమైన నిర్వహణను గుర్తించిన ఆంధ్ర రాష్ట్ర సీఎంఓ కార్యాలయం, ఆయనకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గౌరవ సత్కారం చేయాలని నిర?యించడం, ఆయన శ్రమకు దక్కిన నిజమైన గుర్తింపు అని తోటి పోలీస్ అధికారులు సిబ్బంది చర్చించుకోవడం విశేషం.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గున్నంపాడు.




**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని గున్నంపాడు గ్రామంలో వెలసిన శ్రీ భూనీల సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడి యందు 1-11-25 అనగా శనివారం నాడు ఏకాదశి తిధి యందు స్వామివార్లకు అమ్మవార్లకు అభిషేకములు హెూమములు జరుపబడునని సాయంత్రం ఐదు గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం ఏడు గంటలకు కోటి దీపోత్సవము జరుపుకోవటం జరుగుతుందని ఆలయ అర్చకులు గోవన్న స్వామి తెలిపారు. కావున ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అదేవిధంగా తీర్థప్రసాదాలు మరియు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ మసూది సురేష్ బాబు శ్రీమతి మసూది సుజాత మరియు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలియజేశారు.

## ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందిన ఎమ్మిగనూరుడీఎస్పీ, టౌన్ సి ఐ,ఎస్ ఐ లు



**ఎమ్మిగనూరు అక్టోబర్31,(నంది పత్రిక)** కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో,అలాగే వివిధ కేసులను చేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు,పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.వ్యాస్ ఆడోటోరియంలో జరిగిన క్రైం మీటింగ్ లో గత నెలలో కర్నూలు జిల్లాలో పర్యటించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో వృత్తి పరంగా డ్యూటీ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే సబ్ డివిజన్ లో కూడా డ్యూటీలో ప్రతిభ కనభరించిన డీఎస్పీ భార్గవి కి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు,పట్టణ ఎస్సై మధుసూదన్ రెడ్డి లను కూడా ఎనిమిది నెలల కింద జరిగిన దొంగతనం కేసును చేదించడంలో కీలకపాత్ర వహించినందుకుగాను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినధించి ప్రశంసా పత్రాన్ని అందించారు.



## తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్థక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 31:** మండల పరిధిలోని వి అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మందలపల్లి ఖరీబడప్ప యాదవ్ వారి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి వారి సన్నిహితులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న వారికి పూలమాలలు వేసి శాలువాతో కరిబడప యాదవ్ కుటుంబీకులు ఘనంగా సత్కరించారు. శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కె నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, నవీన్ కుమార్, చెన్నప్ప, హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దనకుంట రఘు యాదవ్, టెక్నికల్ అసిస్టెంట్ కెంకెర శేషశాయన, నాగవనహళ్లి మంజునాథ్, దేవగనపల్లి మంజు యాదవ్, పాత్రికేయుడు శివ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంలో దంపతులపై దాడి.



ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం పెదకడబూరు మండలం హనుమపురం గ్రామానికి చెందిన బోయ రాఘవేంద్ర మరియు బోయ ఉష అను దంపతులపై దాడి జరిగిందని దీంతో స్థానికుల సహాయంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరినట్టు వారు ఈ సందర్భంగా దంపతులిద్దరూ మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన అదే సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు తమ పై దాడి చేశారనితెలిపారు.గతంలో రాఘవేంద్ర తమ్ముడు ఆంజనేయ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం జరిగిందని దీంతో అమ్మాయి బంధువులు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి ప్రేమికుల పెళ్లికి సమతం తెలియజేసి అమ్మాయి భవిష్యత్తు కోసం రాఘవేంద్రకు వారసత్వంగా వచ్చే ఆస్తినీ ప్రేమికుల ఇరువురు పైన రిజిస్ట్రేషన్ చేయించాలని అలాగే ఐదు లక్షల రూపాయలు అమ్మాయి పేరుపై డిపాజిట్ చేయాలని తీర్మానం చేసుకుని అగ్రిమెంట్ కూడా పెద్దల సమక్షంలో రాసుకున్నామని తెలిపారు. కాని ఏమైందో ఏమో తెలియదు గానీ ఇప్పటికే పలుమార్లు తమపై చెప్పులేని విధంగా దూషిస్తూ నిన్న మా తమ్ముడు ఊర్లో లేనప్పుడు నేను పొలం పనుల మీద వెళ్ళగా,నా భార్య బోయ ఉషపై కొంతమంది వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచారని రాఘవేంద్ర తెలిపారు.ఇదే విషయంపై గతంలో కూడా పెద్దకడబూరు పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయాలు మనసులో పెట్టుకొని మా మీద కేసులు పెడతారా మీ అంతు చూస్తామని మా ఇంటి మీద దాడి చేయడం ఎంత వరకు న్యాయం అని వారు వాపోయారు.తమకు తమ గ్రామంలో యువతి బంధువులు నుంచి ప్రాణహాని ఉందని తమను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

## మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష.



**నందికొట్కూరు అక్టోబర్ 31, (నంది పత్రిక) :** నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న 6 మండలాల్లోని గ్రామాల్లో మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్లు , డ్రైనేజి కాలువల వివరాల నివేదిక వెంటనే అందజేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు లోని చైర్మన్ ఛాంబర్ లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లోని గ్రామాల్లో అధికారులు పర్యటించాలన్నారు. మొంథా తుఫాన్ వల్ల ఎక్కడెక్కడ రోడ్లు డ్యామేజ్ అయ్యాయి వివరాలు తెలుసుకోని వీలైనంత త్వరగా నివేదిక తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అయితే డి ఈ మాట్లాడుతూ ఇప్పటికే దెబ్బతిన్న రోడ్లు 17 గుర్తించామని దాదాపు రూ.38 కోట్ల వరకు నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఈ వీరన్న, ఏ ఈ లు ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బషీర్, జావీద్ , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్‌తో రూ.5,244 కోట్ల మేర నష్టం కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదిక అందచేత

ఏపీలో 'మొంథా' తుపాను బీభత్సంతో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక అందించింది. మొత్తం రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని కోరారు. 249 మండలాల పరిధిలో 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

## టీటీడీ పరకామణి చోరీ కేసు పై హైకోర్టులో విచారణ

టీటీడీ పరకామణి చోరీ కేసు పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానం నోటీసులు జారీ చేసిన వారిలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సెక్రటరీ, తిరుపతి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీఐడీడీజీ, టీటీడీ ఈవో, సీవీఎస్ఓ, తిరుపతి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ, పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీష్ కుమార్, నిందితుడు పీవీ రవికుమార్ ఉన్నారు.

## బేల్దారి సుబ్బరాయుడు కు 15 వేలు ఆర్థిక సహాయం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 నంది పత్రిక,** ఆళ్లగడ్డమండలం ఓబులంపల్లి గ్రామానికి చెందిన బేల్దారి బాలసుబ్బరాయుడు ఇటీవల రాళ్ల బండలు కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ పాదాల మీద పడి నరాలు తెగి తీవ్రమైన గాయం అయింది సమాచారం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ భవనిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బిల్డర్లు కాంట్రాక్టర్లు లేబర్స్ అందరూ కలిసిస్పందించి ప్రమాదానికి గురైన సుబ్బరాయుడు కుటుంబానికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సంఘం అధ్యక్షులు ఎస్ హుస్సేన్ వలి సంఘం ఉపాధ్యక్షులు వై కంబగిరి ట్రెజర్ పి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యుడు ఎం ప్రసాదు , జిలాని భాష,కలిసి బాధితుడు సుబ్బరాయుడుకు ఆర్థిక సాయం అందజేశారు. తనకు ప్రమాదం జరిగిన వెంటనే అసోసియేషన్ వారు స్పందించి తమ కుటుంబానికి ఆర్థిక సాయం చేసినందుకు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సిఐ



**మంత్రాలయం , న్యూస్ :–** విధినిర్వహణలో బాధ్యతతో అందించిన సేవలు బేష్ అంటూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సిఐ రామాంజులు కు ప్రశంస పత్రం అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యక్రమంలో లోనీ వ్యాస్ ఆడిటోరియం లో పోలీస్ అధికారులకు అందరికి నిర్వహించిన నేర సమీక్ష సమావేశం అనంతరం ఎస్పీ ద్వారా అందుకున్నారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ కు వచ్చినప్పుడు బందోబస్తులో విధులు సక్రమంగా నిర్వర్తించిన నేపథ్యంలో ఈ అవార్డు అందుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రధాన మంత్రి సభను ను విజయవంతం చేసినందుకు సిఐ రామాంజులు ను అభినందించి ప్రశంసా పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతదేహం లభ్యం



**పాములపాడు అక్టోబర్ 31 (నంది పత్రిక) –:** మొంథ తుఫాను వల్ల కురిసిన భారీ వర్షానికి చెలిమిల గ్రామం దగ్గర భవనాసి వాగు ఉధృతికి కొత్తపల్లి మండలం నాగంపల్లె గ్రామానికి చెందిన జల్లె నాగేశ్వరరావు బుధవారం గల్లంతు కావడం జరిగింది సమాచారం అందిన వెంటనే రెవెన్యూ పోలీస్ సిబ్బంది కర్నూలు నుంచి రెస్క్యూ టీం ను రప్పించి ఘటన స్థలంలో గాలించారు శుక్రవారం లింగాల గ్రామం దగ్గర కల్లు ఈదుల వాగులో గడ్డి పొదల మధ్యలో మృతదేహం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఎస్సై కే సురేష్ బాబు తెలిపారు తాసిల్దార్ సుభద్రమ్మ వీఆర్వో శివన్న సిఐ సురేష్ కుమార్ రెడ్డి ఘటన స్థలాన్ని చేరుకొని పర్యవేక్షించి వివరాలు సేకరించడం జరిగింది

## లక్ష్మి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 31:** మండల పరిధిలో వీరాపురం గ్రామంలోనినూతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జోగన్న మరియు సిద్ధార్థలు తీర్థ ప్రసాదాన్ని అందజేసి విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కరిబసవేశ్వర స్వామి దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమరాపురం పట్టణంలోని టీచర్ కరివడప్ప నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్స్ శివ రుద్రప్ప,మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, క్లస్టర్ కోకన్వీనర్ ,చెన్నప్ప, పార్లమెంట్ తెలుగులో ఉపాధ్యక్షుడు రఘు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, దాదా పీర్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, తమ్మడిపల్లి హనుమంతు, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, దేవరాజు, రఘు, డీలర్ రమేష్, చంద్రశేఖర్ గౌడ్, పిల్లర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, సర్పంచులు ధనుంజయ మాలప్ప, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాయాగం ప్రారంభంలో గణపతి పూజ చేసే అదృష్టం నాకు దక్కింది:ఎమ్మెల్యే బి వి

**ఎమ్మిగనూరు అక్టోబర్ 31,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు పట్టణంలో 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హెూమంలో కుటుంబసమేతంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులకు నాయకులు పేద పండితులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణపతి పూజా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 87వ విశ్వశాంతి మహాయాగం ప్రపంచ శాంతి కొరకు జరుగుతుంది దానికి ఎమ్మిగనూరు వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అతి రుద్ర యాగం అంటే నాలుగు మహా యాగాలు కలిసి జరుగుతున్న తరుణంలో లోకకల్యాణం కోసం జరుగుతున్న మహా యాగంలో ప్రజలంతా విధిగా పాల్గొని వారి సమస్యలకు దోష నివారణ చేసుకుని సుఖ సంతోషంతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఎమ్మిగనూరు ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన నాకు ఈ మహా యజ్ఞం ప్రారంభ సందర్భంగా గణపతి పూజలు చేసే అదృష్టం నాకు దక్కినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని ఈ అవకాశం కల్పించిన ప్రజలందరికీ మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



## ట్రాఫిక్ నియమాలు మరియు మాదకద్రవ్యాల అనర్థాల పై అవగాహన కార్యక్రమం.



**నందికొట్కూరు అక్టోబర్ 31( నందిపత్రిక)** మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి శోభ రాణి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ట్రాఫిక్ నియమాలు మరియు మాదకద్రవ్యాల వినియోగ అనర్థాలపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్యానెల్ న్యాయవాదులు కే వెంకటేశ్వర్లు,మద్దయ్య , పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుస్మిత, అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థిని విద్యార్థులు మరియు యువత రేపటి భావి భారత పౌరులని ఆ విషయాన్ని గుర్తుంచుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు చేసుకొని, యువత తమ ఉన్నతమైన జీవనానికి మంచి మార్గంలో పయనిస్తూ అనుకూల లక్ష్యాలను సాధించి కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు, మాదకద్రవ్యాల వినియోగ అనర్థాలపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణాలు, చిన్నారులు వాహనాలు నడపడం సరికాదన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన విద్యార్థి యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించలేక తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను మోసం చేయడమేనని ఈ విషయాన్ని గుర్తించి మంచి ఉన్నతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డేర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 50కి పైగా బారికేడ్లను బహూకరించిన కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు

**- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు నంది పత్రిక**.....కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసుల విభాగానికి కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు 50కి పైగా బారికేడ్లను అందజేసింది. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్ద కిమ్స్ హాస్పిటల్స్, కర్నూలు మరియు కర్నూలు ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమంలో ఈ బారికేడ్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారికి, కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా. శేపూరి సునీల్ అందజేశారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు పట్టణం మీదుగా, జాతీయ రహదారి వెళ్తుంది, అలాగే పట్టణంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి, ప్రమాదాలను తగ్గించడానికి బారికేడ్లు ఎంతగానే ఉపయోగపడతాయన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ బారికేడ్లను అందించినందుకు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు. ట్రాఫిక్ సి ఐ మన్సూర్ ఆధ్వర్యంలో తయారుచేసిన ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ మోడల్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా. సునీల్ శేపూరి మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా మరియు ప్రజల భద్రత ద ృష్ట్యా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పోలీస్ విభాగంతో కలిసి ట్రాఫిక్ పోలీసులతో అవగాహన కార్యక్రమం కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.




## తుఫానుకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన వైసీపీ నేత డాక్టర్ సుధీర్ దారా.





**నందికొట్కూరు అక్టోబర్ 31( నంది పత్రిక )** గత రెండు రోజుల క్రితం తుఫాన్ కారణంగా రైతన్నలు పండించిన తమ పంటలు తీవ్రంగా నష్టపోయారని, ఉల్లి పొగాకు మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణ సమీపంలోని రైతుల పంట పొలాలను వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త సుధీర్ దారా వైసిపి నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అకాల వర్షంతో మొక్కజొన్న, ఉల్లి తదితర పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఏమి చేయడం లేదంటూ ఆయన ఆరోపించారు. ఉల్లి కింట్రాలకు 1200 రూపాయలు కొంటామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. అంతేకాకుండా హెక్టర్ కు 50000 చొప్పున పరిహారం ఇస్తామని కూడా చెప్పి నేటి కి నెరవేర్చక రైతన్నలను మోసం చేసిందని ఇదేనా రైతుల పక్షాన ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధి అంటూ ఆయన మండిపడ్డారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతన్నల సంక్షేమం కోసం 54.55 లక్షల కేటాయించి, 7802 కోట్లతో ఉచిత పంటల భీమా పరిహారం ఇప్పించిన ప్రభుత్వం గుర్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ జడ్పిటిసి లు, సర్పంచులు వివిధ అనుబంధ విభాగాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల పైలట్ ప్రాజెక్టుగా మహానంది మండలం ఎంపిక



**మహానంది అక్టోబర్ 31 (నంది పత్రిక):-** రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2027 జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా మహానంది మండలం ఎంపిక అయినట్లు తహశీల్దారు రమాదేవి తెలిపారు.శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది,సంబంధిత సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4 ప్రాంతాలను ఎంపిక చేయగా కార్పొరేషన్ కింద వైజాగ్,నగర పంచాయతీగా పొదిలి,గూడెం కొత్తదీవి మన్యం జిల్లా,రూరల్ మండలం కింద నంద్యాల జిల్లా మహానంది మండలం ఎంపిక చేయబడిందన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్టులో హౌస్ లిస్టింగ్ బ్లాక్ 65 ఎనమోరేటర్స్ గా 67 మంది,సూపర్వైజర్స్ గా 11 మందిని ఎంపిక చేసి వీరికి నవంబర్ 4,5,6 తేదీలలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈసారి ప్రత్యేకంగా సెల్ఫ్ ఎనీమెటేషన్ నిర్వహిస్తారన్నారు.దీని ద్వారా సొంతంగా పేర్లు నమోదు చేసుకోవచ్చని ఈ జనాభా సేకరణకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.నవంబర్ 10 నుండి 30 వరకు జనాభా సేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి ఇంటికి తిరిగి జనాభా సేకరణ చేయడం జరుగుతుందన్నారు.

# కృష్ణమ్మ కు గంగ హారతి







**శ్రీశైలం అక్టోబర్ 31 (నంది పత్రిక )**అక్టోబరు 22 నుంచి నవంబరు 21వతేదీ వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఈ సందరరేగా కార్తీక రెండవ శుక్రవారమైన సాయంత్రం పాతాళగంగ వద్ద క ృష?మ్మహారతి కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో పాతాళగంగ వద్ద నెల్పకొల్పబడిన క ృష?వేణినదీమతల్లి విగ్రహానికి పూజాదికాలు, వస్త్ర సమర్పణ తదితర కార్యక్రమాలు జరిపించబడుతాయి. అదేవిధంగా పాతాళగంగ ఘాట్ వద్ద నీటిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషపూజాదికాలు, దశహారతులు సమర్పించబడుతాయి. అదేవిధంగా నదీమతల్లికి పూజాదికాలు, సారె సమర్పణ, దశహారతులను అర్పించబడుతాయి. ఈ హారతి కార్యక్రమునకు ముందు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమము నిర్విఘ్నంగా జరగాలని ముందుగా మహాగణపతిపూజ జరిపించబడుతుంది. సంప్రదాయాన్ని అనుసరించి నదీమతల్లికి ఏకహారతి, నేత్రహారతి, బిల్వహారతి, నాగహారతి, పంచహారతి, సద్యోజాతాది పంచహారతులు, కుంభహారతి, నక్షత్రహారతి, రథహారతి, కర్పూరహారతులు ఇవ్వబడుతాయి.

**దశహారతులు ఫలితాలు** 1. ఏకహారతి : ఈ ఏకహారతిని దర్శించడం వలన భగవదనుగ్రహం లభిస్తుంది. అభీష్టాలు సిద్ధిస్తాయి. 2. నేత్రహారతి : ఈ నేత్రహారతి దర్శనం వలన ఆరోగ్యం చేకూరుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. 3. బిల్వహారతి : ఈ బిల్వహారతి దర్శనం వలన సకల ఐశ్వర్యాలు కలుగుతాయి. 4. నాగహారతి : ఈ నాగహారతి దర్శనం వలన సమస్త సర్పదోషాలు తొలగిపోతాయి. వివాహం, సంతానం కలుగుతాయి. 5. పంచహారతి : ఈ పంచహారతిని దర్శించడం వలన ప్రక ృతి వైపరీత్యాలు నివారించబడుతాయి. సకలశుభాలు కలుగుతాయి. 6. సద్యోజాతాది పంచహారతులు : ఈ సద్యోజాతాది పంచహారతి దర్శనం వలన శివకటాక్షం సిద్ధిస్తుంది. సకల సంపదలు కలుగుతాయి. 7. కుంభహారతి : ఈ కుంభహారతిని దర్శించడం వలన సకల శుభాలు కలుగుతాయి. సంపదలు కలుగుతాయి. 8. నక్షత్రహారతి : ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతకదోషాలన్ని తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది. 9. రథహారతి: ఈ రథహారతిని దర్శించడం వలన పాపాలన్నీ పరిహరింపబడుతాయి. కోరికలన్నీ నెరవేరి సౌభాగ్యం, సౌఖ్యం చేకూరుతాయి. 10. కర్పూరహారతి : ఈ కర్పూరహారతి దర్శనం వలన మనోదోషాలు తొలగిపోతాయి. భగవంతుని కరుణాకటాక్షాలు లభిస్తాయి. కాగా నదులు మన ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకలుగా చెప్పబడుతున్నాయి. మన నిత్యక ృత్యాలైన స్నానపానాదుల నుంచి మనం ఆచరించే వైదిక కర్మల వరకు కూడా మనతో నదులు ముడిపడియున్నాయి. అంతేకాకుండా నదులను మన ప్రత్యక్ష దైవాలుగా పేర్కొనడం జరుగుతోంది. అందుకే నదులను దైవస్వరూపాలుగా ఆరాధించడం, మాతృస్వరూపంగా భావించడం మన సంప్రదాయమైంది. మనం పవిత్రంగా భావించే పంచగంగలలో క ృష?వేణీనది కూడా ఒకటిగా చెప్పబడుతోంది. శ్రీశైలమహాక్షేత్రంలో క ృషా?నది పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహించడం వలన ఎంతో ప్రసిద్ధిని పొందింది. గంగోత్రిలోని గంగాజలాలు మిక్కిలి పవిత్రమైనట్లే శ్రీశైలంలోని క ృషా? జలాలు కూడా ఎంతో ఫలవంతమైనవని చెప్పబడుతోంది. అందుకే దేవస్థానం లోకకల్యాణార్థమై ప్రతీ సంవత్సరం కార్తికమాసంలో నదీమతల్లికి హారతులను సమర్పించడం జరుగుతోంది.

## మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం.



**మహానంది, అక్టోబర్ 31 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని,స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో ఐఎఫ్ఎస్ అధికారిణి పూజలు



**మహానంది, అక్టోబర్ 31 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో గిద్దలూరు అటవీ శాఖ ఐఎఫ్ఎస్ అధికారిణి నిషాకుమారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు.శుక్రవారం రాత్రి వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాచేపల్లి స్కూల్ ఆవరణంలో ఉన్న నీరు తొలగింపు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 31 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకుబాచేపల్లితాండగ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణం వర్షపు నీటితో జలమయమైంది. వర్షపు నీటితో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు విషయం తెలిసిన టిడిపి మండల కన్వీనర్ హరి కుమార్ రెడ్డి సమాచారాన్ని తాసిల్దార్ జ్యోతి రత్న కుమారికి తెలిపారు. స్పందించిన తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్ బేగం, ఎంఈఓ శోభ వివేకవతి,బాచే పల్లె తండా చేరుకొని పాఠశాల ఆవరణను పరిశీలించి నిల్వ ఉన్న వర్షపు నీటిని మోటారు సహాయంతో నీరును బయటికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.. పాఠశాల ఆవరణంలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించి చర్యలు తీసుకోవడంతో గ్రామ ప్రజలు అధికారులను అభినందించారు. వీఆర్వో గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉండ్రాజవరం కూడలి వద్ద పై వంతెన నిర్మాణ పనులు శుక్రవారం జాప్యంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తీవ్ర ఆగ్రహం

**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 31 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తణుకు మండలం ఉండ్రాజవరం కూడలి వద్ద పై వంతెన నిర్మాణ పనులు జాప్యాన్ని సమీక్షించేందుకు ఎన్ హెచ్ అధికారి, గుత్తేదారుడు సహాయకుడితో సమావేశమై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వంతెన నిర్మాణంలో జాప్యానికి కారణం ఏంటి అని నిలదీశారు. ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పైవంతెన పూర్తి కాకపోవడంతో సర్వీస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది మీకు తెలుసా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఇద్దరు మరణించారని, ఒకరికి కాళ్లు విరిగిపోయాయి అనే సమాచారం ఉందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిలిచినప్పుడు కాంట్రాక్టర్ రాకుండా నువ్వు ఎందుకు వచ్చావు అని గుత్తేదారుడు సహాయకుడిని నిలదీశారు. ఎన్ హెచ్ అధికారిగా మీ పర్యవేక్షణ ఇదేనా అని ప్రశ్నించారు. ఈ పైవంతెన నిర్మాణం పనులను స ృష్టి కంటెంట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తేదారుడు జంపాల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 కోట్ల అంచనా వ్యయంతో 820 మీటర్లు పొడవున నిర్మాణం చేపట్టడం జరిగింది. గుత్తేదారుడు సహాయకుడు వివిధ కారణాల వలన పై వంతెన నిర్మాణంలో జాప్యం జరిగిందని, వెంటనే ప్రారంభిచి బదులిచ్చారు. వంతెన నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టడమే కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్ హెచ్ అధికారి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్ పిడి బి.క ృష?మూర్తి, గుత్తేదారుడు సహాయకుడు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

**డిబిటి పద్ధతిలో ఒక్కొక్క రైతుకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ**



**ముద్దనూరు అక్టోబర్ 31 నంది పత్రిక** ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామ సచివాలయం మరియు కొలవలి రైతు సేవా కేంద్రం ను సందర్శించి సిబ్బందితో కలసి రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు 2 బస్తాలు చొప్పున సిబ్బంది యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.బయోమెట్రిక్ పద్ధతిలో ఆధార్ కార్డ్ నెంబరు నమోదు చేసుకుని రైతులకు అందిస్తామని తెలిపారు.రైతులు అనవసరంగా యూరియా ఎక్కువ వాడరాదు అని తెలిపారు.అవసరం మేరకే సూచించిన పరిమాణం మేరకే వాడుకోవాలి అని తెలిపారు.నత్రజని ఎరువును ఎక్కువ వాడటం వలన రసం పీల్చే పురుగుల ఉద ృతి అధికం అవుతుంది అన్నారు.తెల్ల దోమ ఉద ృతి ఎక్కువ అవుతుంది అని తెలిపారు.అలాగే పంట ఏపుగా పెరిగి దిగుబడులపైన ప్రభావం చూపుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ,ఉద్యాన సహాయకుడు టి.ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.


## కర్నూల్ సబ్ రిజిస్టర్ ను మర్యాదపూర్వకరం కలిసిన మాజీ మంత్రి మూలింటి మారెప్ప

**కర్నూలు నంది పత్రిక....** కర్నూల్ సబ్ రిజిస్టర్ శ్రీనివాసులను మాజీ మంత్రి మూలింటి మారెప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మీలాంటివారు కర్నూలు సబ్ రిజిస్టర్ గా రావడం చాలా అద ృష్టం అని ఆయన తెలియజేశారు.



## పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైసిపి భరోసా : వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం





**శిరివెళ్ల :(నంది పత్రిక)** ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు మెడికల్ విద్యను వైద్య సేవలను దూరం చేసే కుట్ర పడుతున్నదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం,గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ ల అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజల మద్దతుతో తిప్పి కొడతామని పేద మద్దతిరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలతో పాటు వైద్య విద్య అందుబాటులో ఉండే విధంగా కోటి సంతకాలతో ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ల మండల కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వివరిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పిస్తున్నట్లు అబ్దుల్ సలాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com